ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక

సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం

Your Ad Here.

ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 12TH MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 55 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 12 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 55 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## జవాబుదారీదనం లేని ప్రధాని ప్రసంగం

- ఇలాంటి వారు దేశాన్ని నడపడం కష్టం
- ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు



➢ 2వ పేజీలో..

## కులవివక్ష రూపు మాపేందుకే
# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు



- కులానికో రెసిడెన్షియల్ పాఠశాల
- వీటితో సమాజాంలో పెరుగుతున్న కులవివక్ష
- విద్యారంగ అభివృద్ధి కోసమే విద్యాశాఖను పర్యవేక్షస్తున్నా
- 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో విద్యా వారోత్సవాలు
- ఎల్బీ స్టేడియంలో ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్,మే 11 ఎస్సీ, ఎస్టీ, బీసీ అంటూ కులానికొక రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయడం వల్ల కుల వివక్ష పెరుగుతుందని మేం గ్రహించాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కులవివక్షను రూపుమాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టాం అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు దేశ భవిష్యత్‌ను నిర్మించే వేదికలుగా మారాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యా వ్యవస్థకు సంబంధించి రూ.1,100 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రభుత్వం విద్యా వారోత్సవాలు నిర్వహిస్తోంది. ఎల్బీ స్టేడియం లో ఏర్పాటు చేసిన వేదికపై ఈ వారోత్సవాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు తీసుకురాగలమని ఈ శాఖను తానే స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. విద్యావ్యవస్థలోనూ తెలంగాణ ప్రాంతం దశాబ్దాలుగా వివక్షకు గురైంది. వివక్ష వల్లే 1969లో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. అప్పటి నుంచి కొన్ని దశాబ్దాల పాటు పోరాడి తెలంగాణ సాధించు కున్నాం. వర్సిటీలు నిర్లక్ష్యానికి గురైతే మన విద్యా వ్యవస్థ ప్రమాణాలు పడిపోతాయని గ్రహించాం. పేద బడుగు బలహీన వర్గాలకు సైతం నాణ్యమైన విద్యను అందించడం మా ప్రభుత్వం బాధ్యతగా భావిస్తుంది. మేం అధికారంలోకి రాగానే 11వేల టీచర్ పోస్టులను భర్తీ చేశాం. 60 రోజుల్లోనే పరీక్షలు నిర్వహించి నియామక పత్రాలు అందించాం. వివాదాలకు తావులేకుండా 36వేల మంది టీచర్లను బదిలీ చేశాం అని వివరించారు. రాష్ట్రంలోని 27వేల పాఠశాలల్లో 19లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. రాష్ట్రంలో విద్యార్థి, టీచర్ నిష్పత్తి 17:1గా ఉంది. ప్రభుత్వ విద్యావ్యవస్థలో ఉన్న లోపాలను మనం అధిగమించాలి. ఫలితాల్లో ప్రైవేటుతో పోలిస్తే ఎందుకు వెనకబడి ఉన్నామో ఆలోచించాలి. కమిషన్ సిఫార్సుల ప్రకారం విద్యాశాఖకు నిధులు 15 శాతానికి పెంచుతాం. విదేశాల్లో విద్యా విధానంపై అధ్యయనం చేయాలని 25 మంది టీచర్లను ఫిన్‌లాండ్‌కు పంపించాం. అవసరమైతే మరిన్ని దేశాలకు పంపించి.. ఉత్తమ విద్యా విధానాలను తెలంగాణలో అమలు చేస్తాం ➢ మిగతా 2వ పేజీలో..

## నెలాఖరుకు 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్

- రామగుండం ఎరువుల కర్మాగారం నుండి 90 శాతం సరఫరా చేయాలి
- రైతులకు నానో యూరియాపై కంపెనీలు కూడా అవగాహన కల్పించాలి
- ఎమ్మార్పి కంటే ఎక్కువ ధరకు ఎరువుల అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు
- సేంద్రియ వ్యవసాయానికి కేంద్రం ప్రోత్సహకాలు అందించాలి.
- రాష్ట్ర ఫెర్టిలైజర్ యాప్ మార్గదర్శకంగా కేంద్రం సరికొత్త యాప్
- ఎరువుల కంపెనీల ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమీక్ష



హైదరాబాద్,మే 11 జూన్ మొదటి వారంలో రాష్ట్రంలో వరి నాట్లు ప్రారంభమయ్యే అవకాశం ఉన్నందున, మే నెలాఖరు నాటికి కనీసం 3.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి రావాల్సిన మిగిలిన యూరియాను

➢ మిగతా 2వ పేజీలో..

## గుప్తనిధుల కోసమే
# ఆలయం కూల్చివేత

- రేవంత్ డైరెక్షన్‌లోనే కూల్చివేతలు
- కూల్చిన ఆలయం వద్ద పరిశీలించిన హరీష్ రావు



వరంగల్,మే11 లంకెబిందెల కోసమే పురాతమైన ఆలయాలను కూల్చివేస్తున్నారని, సీఎం రేవంత్ రెడ్డికి కూల్చడం తప్ప కట్టడం రాదని శాసనసభ విపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. వరంగల్ జిల్లా ఖానపురం మండలం అశోక్ నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చివేసిన 800 ఏండ్ల చారిత్రక కాకతీయ కట్టడం శివాలయాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గుప్త నిధుల కోసం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో తవ్వకాలు జరుపుతున్నారని ఆరోపించారు. స్కూల్ నిర్మాణం కోసం అయితే అర్ధరాత్రి తవ్వకాలు ఎందుకు చేపట్టారని ప్రశ్నించారు. గర్భగుడి కింద 24 అడుగుల లోతు తవ్వాకాలు చేపట్టారని పురావస్తు శాఖ తేల్చింది. ఆలయాల కూల్చివేతపై ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుంత్వం రాగానే దేవాదాయ శాఖ భూమి ప్రభుత్వ భూమిగా మారిందన్నారు. గుప్త నిధుల వేటలో ప్రభుత్వ పెద్దలు ఉన్నారన్నారు. పేదల ఇళ్లతో పాటు గుళ్లను కూల్చివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో వరంగల్ జిల్లాలో ఎన్నో ఆలయాలను పునరద్ధరించామని గుర్తు చేశారు. రామప్ప ఆలయానికి బీఆర్ఎస్ యునెస్కో గుర్తింపు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ధ్వంసం చేసిన శివాలయాన్ని పునర్మిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సూదర్శన్ రెడ్డి, దాస్యం వినయ భాస్కర్, అరూరి రమేష్, శంకర్ నాయక్ తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యశాఖలో 1919 నర్సింగ్ ఆఫీసర్ నియామకం

**నేడు నియామక పత్రాలు అందించనున్న మంత్రి దామోదర**



హైదరాబాద్,మే11 ఇంటర్నేషనల్ నర్సెస్ డే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో నర్సింగ్ నియామకాలు చేపట్టింది. రాష్ట్ర ఆరోగ్యశాఖలో ఎంపికైన 1919 మంది నర్సింగ్ ఆఫీసర్లకు మంగళవారం ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ నియామక పత్రాలను అందజేయనున్నారు. ఈ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఉస్మానియా మెడికల్ కాలేజీ గ్రౌండ్స్‌లో మంగలశారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించనున్నారు. భారీసంఖ్యలో అభ్యర్థులు హాజరుకానుండటంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. నర్సులకు ఎలాంటి ఇబ్బందులు ➢ మిగతా 2వ పేజీలో..



## తమిళనాడు సిఎం
# విజయ్ ఆదర్శం

- స్టాలన్, వైకోల ఇంటికి వెళ్లి వారితో భేటీ
- మర్యాదపూర్వకంగా కలుసుకున్న సిఎం

చెన్నై,మే 11 తమిళనాడు కొత్త సీఎం విజయ్ – మాజీ సీఎం ఎంకే స్టాలిన్ తో భేటీ అయ్యారు. టీవీకే చీఫ్ సోమవారం డీఎంకే అధినేత నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. స్టాలిన్ నివాసంలో జరిగిన ఈ భేటీలో మాజీ ఉపముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ కూడా పాల్గొన్నారు. ఈ నేతలు రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్ర ఖజానాను గత డీఎంకే ప్రభుత్వం ఖాళీ చేసిందని ఇప్పటికే విజయ్ ఆరోపించారు. దీనికి స్టాలిన్ కూడా బదులిచ్చారు. అప్పులు పరిమితికి లోబడే ఉన్నాయన్నారు. కొవిడ్ లాంటి

➢ మిగతా 2వ పేజీలో..

## మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి



- సభ్యులులుగా శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ
- మరో సహభ్యురాలుగా చాకలి ఐలమ్మ మనవరాలు

హైదరాబాద్,మే11: తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్‌కు ప్రభుత్వం కొత్త నియామకాలు చేపట్టింది. మహిళా హక్కుల పరిరక్షణ, మహిళా సంక్షేమ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం కీలకమైన తెలంగాణ మహిళా కమిషన్‌కు చైర్ పర్సన్‌గా మాజీ మేయర్ గద్వాల విజయలక్ష్మిని నియమించింది. అలాగే కమిషన్ సభ్యులుగా ప్రభుత్వం పలువురు ప్రముఖ మహిళలకు అవకాశం కల్పించింది. ఈ నియామకాల్లో తెలంగాణ ఉద్యమం, సామాజిక సేవ, మహిళా హక్కుల ఉద్యమాల్లో పనిచేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలుస్తోంది. తెలంగాణ ఉద్యమంలో అమరుడైన శ్రీకాంతచారి తల్లి కాసోజు శంకరమ్మను మహిళా కమిషన్ సభ్యురాలిగా రేవంత్‌రెడ్డి సర్కార్ నియమించింది. తెలంగాణ ఉద్యమ సమయంలో శ్రీకాంతచారి త్యాగం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ నియామకంతో తెలంగాణ ఉద్యమ కుటుంబాలకు ప్రభుత్వం గౌరవం ఇచ్చినట్లయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ మనవరాలు చిట్యాల శ్వేతను కూడా ➢ మిగతా 2వ పేజీలో..

## అభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరి

- రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకు వెళతామని మోడీ అన్నారు
- రాష్ట్ర ప్రాజెక్టుకు అనుమతులను మాత్రమే కోరాం
- రాష్ట్రప్రయోజనాల కోసమే నా పోరాటం
- బిజెపిని ఓడించి సిఎం అయిన వ్యక్తిని నేను
- బిజెపి అంటే..బ్రిటిష్ జనతా పార్టీ
- విభజించి పాలించడం బిజెపి రాజకీయం
- సర్ పేరుతో రాష్ట్రాల్లో చొరబడే యత్నం
- జెమిని సర్కస్‌లా బిజెపి ఎన్నికల విధానం
- మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి

➢ 2వ పేజీలో..

# కులవివక్ష రూపు మాపేందుకే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

➤ మొదటి పేజి తరువాయి

అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పోషకాహారం పెట్టనున్నాం. మధ్యాహ్న భోజనంతోపాటు బ్రేక్‌ఫాస్ట్ పథకం పెట్టాలని నిర్ణయించాం. ఈ పథకాన్ని కొన్ని పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాం. విద్యారంగంలో ఎన్నో మార్పులు వచ్చాయి. మనం మాత్రం ఇంకా కాలం చెల్లిన సిలబస్‌నే కొనసాగిస్తున్నాం. టెన్ ప్లస్ టూ విధానం లేకపోవడం వల్లే పది తర్వాత డ్రాప్ అవుట్లు పెరుగుతున్నాయని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును మార్చే దిశగా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా రూ. 1,011 కోట్లతో క్యూర్ ప్రాంతంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. విద్యాశాఖ స్టాల్స్ ను సందర్శించిన సీఎం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై అధికారులకు దిశానిర్దేశర చేశారు. సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. 'తెలంగాణ సమాజం బలోపేతం కావాలంటే విద్య, వైద్యం అందరికీ సమానంగా అందాలి.

అందుకే విద్యాశాఖను వేరే ఎవరికీ ఇవ్వకుండా నేనే నా దగ్గర పెట్టుకున్నాను. సమీక్షల సమయంలో నన్ను సీఎంగా కాకుండా విద్యాశాఖ మంత్రిగా చూడండి. తండాలు, గూడాలు, మారుమూల గ్రామాల్లోని పేద బిడ్డలకు అత్యుత్తమ సాంకేతిక విద్యను అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం' అని ఆయన స్పష్టం చేశారు. అవుటర్ రింగ్ లోపల ఉన్న విద్యా సంస్థల అభివృద్ధి కోసం రూ. 1,700 కోట్లతో ప్రణాళికను రూపొందించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ విద్యపై తమకున్న చిత్తశుద్ధిని చాటుతూ, కేవలం 60 రోజుల్లోనే 11,000 ఉపాధ్యాయ నియామకాలు పూర్తి చేశామని సీఎం గుర్తు చేశారు. దాదాపు 22 వేల మంది టీచర్లకు పదోన్నతులు కల్పించడంతో పాటు, ఎంతో క్లిష్టమైన 36 వేల మంది ఉపాధ్యాయుల బదిలీలను ఎలాంటి వివాదం లేకుండా పూర్తి చేశామన్నారు. ఈ విజయాలను నీతి ఆయోగ్ సైతం అభినందించిందని ఆయన గర్వంగా ప్రకటించారు. రాష్ట్రంలో 12 వేల ప్రైవేట్ స్కూళ్లలో 38 లక్షల మంది ఉంటే, 27 వేల ప్రభుత్వ స్కూళ్లలో 19 లక్షల మంది చదువుకుంటున్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ఉన్న గొప్పతనం ఏమిటి? ప్రభుత్వ స్కూళ్లలో లోపం ఏమిటి? అని ప్రశ్నించుకోవాలి. అందుకే మేము ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను ప్రవేశపెడుతున్నాం' అని ముఖ్యమంత్రి ప్రకటించారు. బ్జడెట్‌లో విద్యకు కేటాయించిన 8 శాతం నిధులను క్రమంగా 15 శాతానికి పెంచుతామన్నారు. 100 నియోజకవర్గాల్లో రూ. 20 వేల కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తామని, ఇక్కడ చదువుకున్న పేద బిడ్డలు గర్వంగా తమ పాఠశాల పేరు చెప్పుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సంక్షేమం కోసం కాస్మోటిక్ ఛార్జీలను 200 శాతం, డైట్ ఛార్జీలను 40 శాతం పెంచినట్లు సీఎం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో పాలు, రాగిజావతో పాటు నాణ్యమైన భోజనం అందిస్తామని, కొడంగల్‌లో పైలట్ ప్రాజెక్టుగా బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని చెప్పారు. అలాగే రూ. 1,000 కోట్లతో ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని, ఈ వస్తువుల నాణ్యతను తానే స్వయంగా పరిశీలించానని పేర్కొన్నారు. 'విద్యార్థులకు నాణ్యత లేని వస్తువులను సరఫరా చేసే కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టడమే కాదు.. వారిని బొక్కలో తోయించే బాధ్యత నాది అని ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఉపాధ్యాయులపై నమ్మకం ఉంచుతూ, వారికి ఒకటో తారీఖునే జీతాలు అందజేస్తున్నామని సీఎం చెప్పారు. 'టీచర్లకు ఇది కేవలం ఉద్యోగం కాదు.. అదొక బాధ్యత. 19 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది. పేద తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూడాలంటే టీచర్లు ఒక గంట అదనంగా పనిచేయాలి' అని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలు అనాథ శరణాలయాలు కావని, అవి అభివృద్ధి వేదికలని చాటిచెప్పేలా కఠిన నిర్ణయాలు తీసుకుంటామని రేవంత్ రెడ్డి తెలిపారు.

# అభివృద్ధికి కేంద్ర సహకారం తప్పనిసరి

హైదరాబాద్,మే11 రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం తప్పనిసరి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం అవసరమని తెలిపారు. అభివృద్ధి విషయంలో కలిసి పనిచేద్దామని ప్రధాని చెప్పారని.. తమ మధ్య జరిగిన చర్చ పూర్తిగా అభివృద్ధికి సంబంధించినదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ హక్కుల కోసం తాము కేంద్రంతో పోరాడుతామని కూడా వ్యాఖ్యానించారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ చిట్‌చాట్‌లో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ విధానాలు, రాష్ట్ర అభివృద్ధి, మావోయిస్టుల సరెండర్‌లు, మహిళా రిజర్వేషన్లు, రీజినల్ రింగ్ రోడ్, బండి భగీరథ్ కేసు వంటి అనేక కీలక అంశాలపై స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆదివారం హెచ్‌ఐసీసీలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. హెచ్‌ఐసీసీలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రధాని మోదీతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాను ప్రస్తావించిన అభివృద్ధి అంశాలను ప్రధాని మోదీ అంగీకరించారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్ర సహకారం అవసరమని, అదే విషయాన్ని మోదీ దృష్టికి తాను తీసుకెళ్లానని చెప్పుకొచ్చారు. 'నేను బీజేపీని ఓడించిన ముఖ్యమంత్రిని... కానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిందే' అని వ్యాఖ్యానించారు. గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం కేంద్రాన్ని నిధులు అడగలేదని, తాము మాత్రం తెలంగాణ హక్కుల కోసం అడుగు తున్నామని పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ప్రధాని మోదీ సమావేశం కావడం ప్రైవేట్ కార్యక్రమమని చెప్పుకొచ్చారు. అలాగే తమతో కలిసి రావాలన్న ప్రధాని మోదీ పిలుపును స్వాగతిస్తున్నామని తెలిపారు. ప్రధాని అధికారిక కార్యక్రమంలో పాల్గొన్నానని, ఆయన పిలుపులో రాజకీయాలకు తావులేదని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో కేంద్రంతో కలిసి వెళ్లేందుకు తనకు అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. వికసిత్ భారత్‌లాగే విజన్ 2047 సాధనకు, 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ అందుకునేందుకు కేంద్రంతో కలిసి నడుస్తామన్నారు. కేంద్రం, రాష్ట్రాలు ఇచ్చిపుచ్చుకునే ధోరణితో ముందుకెళ్లాలని తెలిపారు. తమ పార్టీలు, ఐడియాలజీ వేరైనా.. అభివృద్ధి కోసం కలిసి పనిచేస్తామన్నారు. ఎన్నోసార్లు కలిసినా.. కేంద్రం నుంచి ఆశించిన మద్దతు రాలేదని, 2 గంటలు సమయమిస్తే తమ ప్రణాళికలు ప్రధానికి వివరిస్తామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుకు కేందప్రభుత్వం 50 శాతం నిధులు ఇవ్వాలని కోరామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. మెట్రో, సదరన్ పార్ట్ రీజినల్ రింగ్ రోడ్ వంటి కొన్ని ప్రాజెక్టులు

ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్, ఎయిర్‌పోర్ట్ క్లియరెన్స్‌లు, డిఫెన్స్ ల్యాండ్స్, మూసీ ప్రాజెక్టుకు ఏడీబీ నిధులు, నేషనల్ హైవేలకు అనుమతులు వచ్చినట్లు వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఈ పనులు ఆలస్యమయ్యాయని ఆరోపించారు. 2034 నాటికి తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని తాను ప్రధాని మోదీని కోరగా ఆయన అంగీకరించారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బీజేపీని 'బ్రిటిష్ జనతా పార్టీ'గా సీఎం రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. విభజించి పాలించడం ఆ పార్టీ సిద్ధాంతమని ఆరోపించారు. ముస్లింలు, క్రిస్టియన్లు, మావోయిస్టులు కూడా ఈ దేశ ప్రజలేనని, అందరికీ సమాన హక్కులు ఉన్నాయని పేర్కొన్నారు. బీజేపీ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఖతం చేయడం వాళ్ల విధానమని విమర్శించారు. తమ సిద్ధాంతాన్ని వ్యతిరేకించిన వారిని ఒప్పించి జనజీవనంలో కలపడం కాంగ్రెస్ విధానమని వ్యాఖ్యానించారు. విదేశీ విధానంలో కేంద్రం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. కేంద్రానికి స్పష్టమైన విధానం లేదన్నారు. జెమిని సర్కస్ లా బీజేపీ ఎన్నికల విధానం ఉంటుందని ఎద్దేవా చేశారు. అనుభవరాహిత్యం, అహంకారం వల్లనే దేశాన్నిసంక్షోభంలోకి నెడుతున్నారని ఆరోపించారు. ఎస్‌ఐఆర్‌ను బీజేపీ ఆయుధంగా ఉపయోగిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. పశ్చిమబెంగాల్‌లో 90 లక్షల ఓట్లను తొలగించారని ఆరోపించారు. కేరళంలో 3 సీట్లు, తమిళనాడులో ఒక సీటు మాత్రమే బీజేపీ గెలుచుకుందని ప్రస్తావించారు. ఏ రాష్ట్రంలో గెలవాలంటే అక్కడ ఎస్‌ఐఆర్‌ను ప్రయోగిస్తున్నారని ఫైర్ అయ్యారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రాలేదని.. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ పరిస్థితి ఏమిటని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ రెండు సీట్లతో ప్రారంభమైందని..అక్కడికే వస్తుందని విమర్శించారు. కాంగ్రెస్‌ను మోదీ విమర్శిస్తే తనను విమర్శించినట్లేనని అన్నారు. కేంద్రం నుంచి తెలంగాణకు ఆశించిన మేరకు సహకారం లేదని చెప్పారు. బీజేపీకి ప్రజాస్వామ్యంపైన నమ్మకం లేదని మండిపడ్డారు. తమిళనాడులో అతిపెద్ద పార్టీకి ప్రభుత్వ ఏర్పాటు కోసం గవర్నర్ ఆహ్వానించకుండా నిర్లక్ష్యం ఎందుకు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ జపం చేయకుండా బీజేపీ బతకదని విమర్శించారు. తెలంగాణలో 818 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారని, దేశంలో ఎక్కడా ఇలాంటి పరిస్థితి లేదని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. బుల్లెట్ కాదు బ్యాలెట్ అని కాంగ్రెస్ ఎప్పటి నుంచో చెబుతోందని, చివరకు మావోయిస్టులు కూడా అదే మార్గంలోకి వచ్చారని అన్నారు. మావోయిస్టుల లొంగుబాటుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని చెప్పారు. గణపతి వంటి నేతలు కూడా జనజీవన స్రవంతిలోకి రావాలని పిలుపునిచ్చారు. అవసరమైతే వైద్య సహాయం, ఆర్థిక సాయం కూడా అందిస్తామని తెలిపారు. దేశం కోసం కాంగ్రెస్ ప్రాణాలు ఇచ్చిందని ఉద్ఘాటించారు. రాజీవ్ గాంధీని చంపిన వాళ్లకు కూడా సోనియా గాంధీ క్షమాభిక్ష పెట్టారని ప్రస్తావించారు..

## నెలాఖరుకు 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్

అత్యవసరంగా రాష్ట్రానికి తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన యూరియా సరఫరా, నిల్వలు మరియు నానో యూరియా వినియోగంపై వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత / జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం సచివాలయంలో ఎరువుల కంపెనీల ప్రతినిధులు, వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో 1.46 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్‌తో పాటు సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ మరియు కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఖరీఫ్ 2026 సీజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా, కేంద్రం 10 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కేటాయించిందన్నారు. ఆ కేటాయింపుల ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెలల్లో నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నులు, జూలై మరియు ఆగస్టు నెలల్లో నెలకు 1.50 లక్షల మెట్రిక్ టన్నులు, సెప్టెంబర్‌లో 1 లక్ష మెట్రిక్ టన్నుల సరఫరా ఉంటుందని కేంద్రం తెలిపిందన్నారు. ఏప్రిల్ నెలలో కేటాయించిన 2 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 1.53 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్రానికి చేరాయని, మే నెలలో ఇప్పటివరకు 48,985 మెట్రిక్ టన్నులు అందాయని అధికారులు వివరించారు. ఈాష్ట్రంలోనే ఉన్న రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయ్యే యూరియాలో కనీసం 90 శాతం తెలంగాణ అవసరాలకే కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మంత్రి డిమాండ్ చేశారు. రాష్ట్ర వనరులను వినియోగించి ఇక్కడే ఉత్పత్తి జరుగుతున్న యూరియా, రాష్ట్ర రైతులకు అవసరమైన సమయంలో అందకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ అంశంపై రామగుండం ఎరువుల కర్మాగారం మేనేజింగ్ డైరెక్టర్‌కు లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. గత నెలలో కేటాయింపుల మేరకు సరఫరా చేయని కంపెనీలు, మిగిలిన పరిమాణంతో పాటు ఈ నెల కోటాను కూడా సమయానికి సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. రేక్ పాయింట్లకు చేరిన యూరియాను జిల్లాలకు తరలించే పక్రియలో ఎటువంటి జాప్యం జరగకూడదని, హ్యాండ్లింగ్ మరియు రవాణాలో నిర్లక్ష్యం కనబరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులను హోల్ సేల్ మరియు రిటైల్ లో ఎమ్మార్పి కంటే ఎక్కువ ధరకు అమ్మితే కఠిన చర్యలు తప్పవన్నారు. రాష్ట్ర యూరియా యాప్ ను మార్గదర్శకంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఎరువులను అందించేందుకు ఒక సరికొత్త యాప్ ను తీసుకువస్తుందని మంత్రి అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలలోని రెండు జిల్లాలలో ఈ యాప్ ను ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నారు. మన రాష్ట్రంలో రంగారెడ్డి మరియు మేడ్చల్ జిల్లాలలో ఈ యాప్ ను అమలు చేయనున్నారని మంత్రి తెలిపారు. ఈాష్ట్రంలో నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించేందుకు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. నానో యూరియా తయారీ సంస్థలు కూడా అవగాహన కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కోరారు. నానో యూరియా వాడుతున్న రైతుల అనుభవాలను వీడియో రూపంలో చిత్రీకరించి 'రైతు నేస్తం' కార్యక్రమంలో ప్రసారం చేయాలని సూచించారు. ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు పాల్గొని, సాధారణ యూరియా అధిక వినియోగం వల్ల కలిగే నష్టాలు, నానో యూరియా ప్రయోజనాలపై రైతులకు వివరించాలని ఆదేశించారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించాలని మంత్రి కోరారు.

## మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా గద్వాల విజయలక్ష్మి

కమిషన్ సభ్యురాలిగా కాంగ్రెస్ సర్కార్ నియమించింది. చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రలో కీలక వ్యక్తిగా గుర్తింపు పొందారు. ఆమె కుటుంబానికి ఈ నియామకంతో ప్రాధాన్యం సంతరించుకుంది. మహిళా కమిషన్ సభ్యులుగా శశికళ యాదవ్ రెడ్డి, సదాలక్ష్మి, రాధాభాయి, ఉజ్మా షకీరాలను కూడా ప్రభుత్వం నియమించింది. వివిధ సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించేలా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రభుత్వం మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇస్తోందని, మహిళల సమస్యల పరిష్కారంలో కమిషన్ కీలక పాత్ర పోషిస్తుందని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు.

## ఆరోగ్యశాఖలో 1919 నర్సింగ్ ఆఫీసర్ నియామకం

తలెత్తకుండా తాగునీరు, కూర్చునే సదుపాయం, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న 1919 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తోంది. వీరితో పాటు లేబర్ డిపార్ట్‌మెంట్‌లో మరో 257 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. ఈ నియామక పక్రియను మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు పారదర్శకంగా నియామక పత్రాలు అందజేస్తున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలో నర్సింగ్ రంగంలో భారీ స్థాయిలో ఉద్యోగావకాశాలు కల్పించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో సిబ్బంది కొరతను తగ్గించేందుకు ఈ నియామకాలు కీలకంగా మారనున్నాయి. కొత్తగా నియమితులయ్యే నర్సింగ్ ఆఫీసర్లు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఆస్పత్రులు, వైద్య కళాశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవలు అందించనున్నారు. ఈ నియామకాలతో ప్రభుత్వ వైద్యసేవలు మరింత బలోపేతం అవుతాయని ఆరోగ్యశాఖ అధికారులు భావిస్తున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నర్సింగ్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తారని అధికారులు చెబుతున్నారు. ప్రత్యేకంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యసేవలను విస్తరించేందుకు కొత్తగా నియమితులయ్యే నర్సింగ్ ఆఫీసర్లు ఉపయోగపడనున్నారని పేర్కొన్నారు. ఇంటర్నేషనల్ నర్సెస్ డే సందర్భంగా ఈ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషంగా మారింది. కరోనా కాలంలో నర్సులు అందించిన సేవలను ప్రభుత్వం గుర్తు చేసుకుంటూ, ఆరోగ్యరంగంలో వారి పాత్ర ఎంతో గొప్పదని పేర్కొంది. ప్రజారోగ్య పరిరక్షణలో నర్సులు ముందుండి సేవలందిస్తున్నారని, వారి సేవలను గౌరవించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.

## గవర్నర్‌ను కలిసిన సిఎం రేవంత్



హైదరాబాద్,మే 11 రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా ను లోక్ భవన్ లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి కలిసారు. జూన్ 12 న పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థులతో నిర్వహించే సభకు గవర్నర్ ను ఆహ్వానించారు. విద్యార్థులు పొగాకు, మద్యం ,మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, బాధ్యతగల పౌరులుగా ప్రవర్తించాలని సభలో సామూహిక ప్రతిజ్ఞ చేయించనున్న ప్రభుత్వం. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గతంలో సూచించిన గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా. గవర్నర్ సూచన ను గౌరవిస్తు విద్యార్థులతో భారీ సభ ఏర్పాటు చేసి యాంటీ డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి గవర్నర్‌ను సిఎం ఆహ్వానించేందుకు కలిసారు.

## తమిళనాడు సిఎం విజయ్ ఆదర్శం

విపత్తును ఎదుర్కొని, నిధులు ఇవ్వడంలో అడ్డంకులు సృష్టించిన భాజపాను తట్టుకుని దీటుగా నిలబడ్డామని తెలిపారు. ఈ నేపథ్యంలో వీరిద్దరు సమావేశం కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. టీవీకే విజయ్ నేతృత్వంలో ఆదివారం తమిళనాడులో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. మే 13న ఈ ప్రభుత్వం అసెంబ్లీలో బలపరీక్ష ఎదుర్కోనుంది. మరోవైపు నేడు కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. సిఎం విజయ్ ముందుగా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. నిన్న మంత్రిగా ప్రమాణం చేసిన యువనేత కీర్తన.. నేడు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేకపోయారు. ఎలక్షన్ సర్టిఫికేట్‌ను తీసుకురాకపోవడమే అందుకు కారణం. తర్వాత వెనక్కి వెళ్లిన ఆమె దానిని తీసుకొచ్చి, సమర్పించడంతో ఎట్టకేలకు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. ఇకపోతే సాధారణ స్థాయి నుంచి వచ్చానంటూ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకార కార్యక్రమం నుంచి నిరాడంబరతను చాటుకుంటున్న విజయ్ వరుస ప్రశంసలు అందుకుంటున్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. చెన్నైలోని ఎండీఎంకే చీఫ్ వైకో ను సోమవారంనాడు ఆయన నివాసానికి వెళ్లి విజయ్ కలుసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ఫోటోలు దిగారు. అనంతరం వైకో ఇంట్లో పనిచేసే మహిళా సిబ్బందిని సైతం ఆత్మీయంగా పలుకరించడంతో వారు ఉద్వేగానికి లోనయ్యారు. విజయ్ నిరాడంబరతకు ఇది నిదర్శనమంటూ ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. వైకో ఇంటికి వచ్చిన విజయ్‌కు ఆయన సాదర స్వాగతం పలికారు. తన కుటుంబ సభ్యులను పరిచయం చేశారు. అనంతరం తన ఇంట్లో పనిచేసే మహిళా సిబ్బందిని పరిచయం చేస్తూ, వీరంతా విజయ్‌కు పెద్ద అభిమానులనీ, విజిల్ గుర్తుకే ఓటు వేశారని చెప్పడంతో అక్కడ అహ్లాద వాతావరణం నెలకొంది. తమ అభిమాన నటుడిని అంత దగ్గరగా చూడటంతో వారు ఉద్వేగానికి లోనయ్యారు.

# బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన వధూవరులకు పెళ్లి కానుక అందజేత



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట/మే 11 : అక్షరం న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట నిలయంలో బీర్ల ఐలయ్య -- అనిత దంపతుల ఆధ్వర్యంలోని బీర్ల ఫౌండేషన్ ద్వారా నూతన వధూవరులకు పెళ్లి కానుకగా ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఆడపిల్ల పెళ్లి ప్రతి కుటుంబానికి ఒక పెద్ద బాధ్యత అని, అలాంటి కుటుంబాలకు తమ వంతు సహాయం అందించడం సంతోషంగా ఉందన్నారు. బీర్ల ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులో కూడా ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.

# మాటూరు విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించిన గ్రామ సర్పంచ్ జన్నే సిద్ధులు



యాదాద్రి భువనగిరి జిల్లా/యాదగిరిగుట్ట/మే 11 : అక్షరం న్యూస్ :

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మంజూరి అయిన 33 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ పనులను సోమవారం రోజు మాటూరు సర్పంచ్ జన్నే సిద్ధులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని ,జులై నెలాఖరులో పనులు పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తేవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంబాల శ్రీనివాస్ గౌడ్ , లైన్ మెన్ బాలరాజు , జె.ఎల్.ఏం లక్ష్మణ్ ,బంద్రు శ్రీను ,బైరపాక నర్సయ్య ,బైరపాక ఉప్పలయ్య ,అంబాల మల్లేశ్ అంబాల శ్రీకాంత్ సొప్పరి పెద్దులు సొప్పరి ఉప్పలయ్య బైరపాక సాయి సొప్పరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు...

# ధరల నియంత్రణలో కేంద్రం విఫలం

- పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి.
- కార్పొరేట్ శక్తుల కోసమే సామాన్య ప్రజలపై భారాలు మోపుతున్నారు.
- ధరలు తగ్గించకుంటే ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తాం.
- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే ఫహీమ్.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మే 11/ అక్షరం న్యూస్ –: : ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఆకాశాన్ని తాకుతున్న నిత్యావసర ధరలను అరికట్టడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ కే ఫహీమ్ విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నిరసిస్తూ సోమవారం కొత్తగూడెం పట్టణంలోని రామాటాకీస్ రోడ్డులో సంఘం ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం సామాన్య ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, కేవలం కార్పొరేట్ కంపెనీలకు లాభం చేకూర్చడమే ధ్యేయంగా పనిచేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు రాగానే గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచి సామాన్యుడి నడ్డి విరిచారని ఆరోపించారు. ఇంధన ధరల పెరుగుదల వల్ల రవాణా ఖర్చులు పెరిగి పేద, మధ్యతరగతి ప్రజల బతుకులు భారంగా మారాయని పేర్కొన్నారు. తక్షణమే ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలని, పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కే ఖయ్యూమ్, పట్టణ నాయకులు మజ్జిగ రణధీర్, జావీద్, కోచెర్ల రాకేష్, రసూల్, యాకుబ్, కొయ్యడ రవి, అజయ్, వినయ్, సంజయ్, విజయ్ కాంత్, చిన్ను, నాగరాజు, ఆశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ మంత్రి పదవికి రాజీనామా చేయాలి

- కాంగ్రెస్ నాయకులు పచ్చునూరి కరుణాకర్ డిమాండ్...

హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి / మే 11/ అక్షరం న్యూస్ –:

కరీంనగర్ ఎంపీ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్ డిమాండ్ చేశారు. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంముల్కనూరులో సోమవారం ఆయన మాట్లాడుతూ మంత్రి కుమారుడిపై పోక్సో కేసు నమోదైన నేపథ్యంలో చట్టం ముందు అందరూ సమానమే అన్న నమ్మకాన్ని ప్రజల్లో కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర మంత్రిగా కొనసాగుతూ ఉండటం వల్ల కేసు విచారణపై ప్రభావం పడే అవకాశం ఉందని విచారణ పూర్తిగా నిష్పక్షపాతంగా జరగాలంటే బండి సంజయ్ స్వచ్ఛందంగా పదవి నుంచి తప్పుకుని దర్యాప్తుకు సహకరించాలని సూచించారు.



ప్రజాస్వామ్యంలో చట్ట పరిరక్షణ అత్యంత ముఖ్యమని సాధారణ ప్రజలకు ఒక న్యాయం అధికారంలో ఉన్నవారికి మరో న్యాయం అన్న భావన రాకూడదన్నారు.

పోక్సో వంటి సున్నితమైన కేసుల్లో రాజకీయ ప్రభావాలకు తావులేకుండా విచారణ పారదర్శకంగా సాగాలని కరుణాకర్ పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం దర్యాప్తు సంస్థలు స్వతంత్రంగా వ్యవహరించాలని కోరారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ రాజీనామా చేయాలి

- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించి నిందితుడిని కఠినంగా శిక్షించాలి.
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే రక్షణ కల్పించి న్యాయం చేయాలి.
- ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మే 11/ అక్షరం న్యూస్ –: : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, మైనర్ బాలికపై జరిగిన లైంగిక దాడి ఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కుమారుడిపై వచ్చిన పోక్సో కేసులో నిష్పక్షపాత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి కుమారుడు మైనర్ బాలికపై అకృత్యానికి పాల్పడినట్లు బాధితులు ఫిర్యాదు చేసినా, ప్రభుత్వం కేసు నమోదు చేయకుండా నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని, వ్యవస్థలను మేనేజ్ చేస్తూ సామాన్యులకు ఒక నీతి, రాజకీయ నేతలకు ఒక నీతి అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలని, నిందితుడికి శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, ఉపాధ్యక్షులు కోరిమి సంజయ్, నాయకులు మహేష్, స్పందన, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

- విద్యార్థులకు నాణ్యమైన విద్య, మౌలిక వసతుల కల్పనే ప్రాధాన్యం.
- విద్యా ప్రమాణాల మెరుగుదలకు అంకితభావంతో కృషి చేయాలి.
- కళాశాల అభివృద్ధికి పూర్తి సహకారం ఉంటుంది.
- శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మే 11/ అక్షరం న్యూస్ –:: ప్రభుత్వ డిగ్రీ కళాశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి నియోజకవర్గంలోనే ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా తీర్చిదిద్దాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లక్ష్మీదేవిపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద విద్యార్థులకు ఉన్నత చదువులను చేరువ చేయడంలో ప్రభుత్వ కళాశాలల పాత్ర కీలకమని, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ఎలాంటి లోటు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కళాశాలలో అకడమిక్ ప్రణాళికలు, విద్యార్థుల హాజరు శాతం, ల్యాబ్, లైబ్రరీ వసతులపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు. అధ్యాపకులు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గనిర్దేశకులుగా నిలవాలని కోరారు. కళాశాల భవన మరమ్మతులు, అదనపు గదుల, సిబ్బంది కొరత, విద్యా పరికరాలు వంటి అంశాలను తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన విద్యా బోధనతో కళాశాల ప్రతిష్టను పెంచాలని ఆయన సిబ్బందికి సూచించారు.

# విద్యార్థులు వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి మండల విద్యాధికారి సునీతారాణి




హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/మే 11/అక్షరం న్యూస్ –:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక' విద్యా వారోత్సవాల్లో భాగంగా హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ ఉన్నత పాఠశాలలో సోమవారం వేసవి శిక్షణ శిబిరాన్ని మండల విద్యాధికారి సునీతారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు మొత్తం 15 రోజుల పాటు శిబిరం కొనసాగుతుందని తెలిపారు. గట్ల నర్సింగాపూర్‌తో పాటు పరిసర గ్రామాల విద్యార్థులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ పొందుతూ దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇటువంటి శిబిరాలు మంచి వేదికలుగా ఉపయోగపడతాయని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డోరి రమేష్ మాట్లాడుతూ శిబిరంలో విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షకులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆటలు,పాటలు, నృత్యం,చిత్రలేఖనం, సంగీతం,కంప్యూటర్ శిక్షణ వంటి అంశాల్లో విద్యార్థులకు శిక్షణ అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బి. శ్రీనివాస్,గ్రామ కార్యదర్శి మధు, కావేరీ పర్యవేక్షకులు రాంకిషన్ రాజు, ఉపాధ్యాయులు కె. శ్రీనివాస్,ఎ.శ్రీనివాస్ రెడ్డి,అశోక్ కుమార్, షహనా,విజయ్ కుమార్,నవీన్ కుమార్,రవళి,శాంత, ఎన్. శ్రీనివాస్, వెంకటస్వామి, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# పది ప్రతిభావంతులకు నగదు పురస్కారం

- ప్రోత్సాహకాలు అందించిన గ్రామ సర్పంచ్ గూడెల్లి కల్పన తిరుపతిరెడ్డి.



హన్మకొండ జిల్లా/భీమదేవరపల్లి/మే 11/అక్షరం న్యూస్ –:

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా హన్మకొండ జిల్లా భీమదేవరపల్లిమండలంలోని మల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి ప్రతిభావంతులైన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గ్రామ సర్పంచ్ గూడెల్లి కల్పన తిరుపతిరెడ్డి ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేశారు. పరీక్షల్లో 523 మార్కులు సాధించిన విద్యార్థిని సిరి,522 మార్కులు సాధించిన వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా అభినందించిన సర్పంచ్,వారి ప్రతిభను గుర్తిస్తూ తన సొంత నిధుల నుంచి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున నగదు పురస్కారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువుల్లోనూ ఇదే పట్టుదలతో ముందుకు సాగి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎస్. లావణ్య, ఉప సర్పంచ్ గోపగోని సుమన్, ఏఏపీసీ చైర్మన్ రజిత, ఉపాధ్యాయులు కిషన్,జయప్రద, కమలాకర్,మహేందర్, సదానందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహాదేవ స్వామి ఆలయంలో హనుమాన్ మాలధారుల ప్రత్యేక పూజలు

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 11: మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయంతో పాటు శ్రీమహాదేవ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హనుమాన్ మాలధారులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో జై హనుమాన్.. జై జై హనుమాన్ అంటూ హనుమాన్ మాలధారులు భక్తి భావంతో చేసిన నినాదాలతో ఆలయ పరిసరాలు మారుమ్రోగాయి. హనుమాన్ మాలధారులకు శ్రీమహాదేవ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కూరెళ్ల పెద్దఉపేందర్–రేణుక దంపతులు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో హనుమాన్ మాలధారులు బొల్లం అజయ్మణికంఠ, కోళ్ల సాయికు మార్, కందుల అనిల్, నర్సింహా చారి, మరాటి శ్రీశైలం, భక్తులు కూరెళ్ల వేదకుమార్, వినయ్ కుమార్, లగిశెట్టి లింగయ్య తదితరులు పాల్గొన్నారు



## బహుజన కాంట్రాక్టర్ల పొట్ట కొట్టొద్దు.

- జీవో 17తో 10 వేల మంది ఉపాధికి గండి.
- జీవో 17 రద్దు చేయకపోతే ఆందోళనలు ఉధృతం.
- బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష.



పెద్దపల్లి జిల్లా/ పెద్దపల్లి టౌన్/ మే 11/ అక్షరం న్యూస్ –:

రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్ 17తో చిన్న తరహా కాంట్రాక్టర్ల పాలిట శాపంగా మారిందని, తక్షణమే దానిని రద్దు చేయాలని బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట బీసీ జేఏసీ జిల్లా చైర్‌పర్సన్ దాసరి ఉష నేతృత్వంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఎంఎస్ఎంఈ ప్రతినిధులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా గురుకుల పాఠశాలలకు నిత్యావసరాలు సరఫరా చేస్తూ, నెలకు 10 నుండి 20 వేల రూపాయల ఆదాయంతో జీవనం సాగిస్తున్న వేలాది మంది బహుజన కాంట్రాక్టర్ల పొట్ట కొట్టేలా ప్రభుత్వం ఈ కొత్త నిబంధనలు తెచ్చిందని మండిపడ్డారు. ముఖ్యంగా 20 నుండి 50 కోట్ల రూపాయల వార్షిక టర్నోవర్ ఉండాలనే నిబంధనను చేర్చడం వల్ల స్థానిక చిన్న కాంట్రాక్టర్లు టెండర్లకు అనర్హులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, 50 లక్షల నుండి 2 కోట్ల రూపాయల భారీ అడ్వాన్సులు చెల్లించాలని కోరడం కేవలం బడా కార్పొరేట్ కంపెనీలకు మేలు చేయడానికేనని ఆమె విమర్శించారు. జీవో 17వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు10 వేల మంది చిన్న తరహా కాంట్రాక్టర్లు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి స్థానిక కాంట్రాక్టర్ల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మొలుమూరి శేఖర్, బీసీ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లబెల్లి శంకర్, బీసీ జేఏసీ జిల్లా వైస్ చైర్మన్ కొండి సతీష్, మహిళా కన్వీనర్ సిరవైన స్వప్న, మీడియా ఇన్చార్జి అబ్దుల్ మాలిక్,అరుణ, ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ అలువాల రాజేందర్, బీసీ జేఏసీ నాయకులు బొల్లం భూమేష్,భూమయ్య, శ్రీనివాస్, కన్నం రవి, ప్రసాద్, సంతోష్, శ్రావణ్, రఘు, రమేష్ తోపాటు వివిధ సంఘాల నాయకులు,చిన్న తరహా కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# గ్రేటర్ జర్నలిస్టుల సొసైటీని గుర్తించండి





- -మంత్రి పొంగులేటి కి సొసైటీ ప్రతినిధుల విజ్ఞప్తి..
- అర్హులైన జర్నలిస్టులందరికి న్యాయం చేస్తాం..
- సొసైటీలన్నీ ఏకతాటిపైకి రావాలన్న మంత్రి

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరం న్యూస్)

హైదరాబాద్,:జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు కేటాయింపులో తమ గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ ని గుర్తించాలని సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు వారు సోమవారం సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి సొసైటి వివరాలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు నివాస స్థలాలు, గృహ వసతి కల్పించేందుకు 2008 లో తమ ఏర్పడిందని, ఈ సొసైటీలో గడిచిన 17 సంవత్సరాలలో నాలుగు దఫాలుగా జర్నలిస్టుల సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని, ప్రస్తుతం సొసైటీలో హైదరాబాద్ జిల్లాతో సహా జీహెచ్ఎంసీ పరిధిలోని వివిధ మున్సిపాలిటీలలో వివిధ పత్రికలు, టీవీ చానళ్లలో పని దాదాపు వెయ్యి మందికి పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. అయినప్పటికీ తమ సొసైటీని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవడం లేదని, జర్నలిస్టు హౌసింగ్ సొసైటీలతో ఏర్పాటు చేసే సమావేశాలకు సొసైటీని ఆహ్వానించకపోవడం, జేఏసీ లో తమను భాగస్వామ్యం చేయకపోడం చాలా బాధాకరమని అన్నారు. ప్రజా ప్రభుత్వానికి మేము వ్యతిరేకం కాదని, తమ సొసైటీకి స్థలం ఇవ్వాలని గత ప్రభుత్వాన్ని పలు మార్లు అడిగినప్పటికీ స్థలం ఇవ్వలేదని,సొసైటీ నిబంధన ప్రకారం స్థలం కేటాయిస్తే అందుకు ప్రభుత్వం నిర్ణయించిన నామినల్ ధర చెల్లించడానికి తాము సిద్ధంగా ఉన్నామని కూడా గత ప్రభుత్వానికి పలు మార్లు తెలియజేయడం జరిగిందని, అయినా అప్పటి ప్రభుత్వం జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్యను పట్టించుకోలేదని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వంలోనైనా తమ సొసైటీ సభ్యులైన జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు కేటాయించి న్యాయం చేయాలని వారు మంత్రిని కోరారు. అనంతరం మీడియా అకాడమీ ఛైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డిని, ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ళస్థలాలిస్తాం..

సొసైటీలన్ని ఏకం కావాలి..

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

తమ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలు ఇవ్వడానికి చిత్తశుద్దతో ప్రయత్నం చేస్తుందని, ఇందుకోసం జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీలన్ని ఏకతాటిపైకి రావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, ఐఅండ్ పీఆర్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం సచివాలయంలో తనను కలిసిన గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ, అన్ని సొసైటీలు కలిసి జేఏసీగా ఏర్పడి అర్హులైన జర్నలిస్టుల జాబితాను తయారు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.




## ఓదెల కస్తూర్బా పాఠశాలలో సమ్మర్ క్యాంపు ప్రారంభించారు సర్పంచ్ కనికి రెడ్డి సతీష్



ఓదెల/ పెద్దపల్లి మే11(అక్షరం న్యూస్)

ఓదెల కస్తూర్బా పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి శారదతో కలిసి సర్పంచ్ కనకి రెడ్డి సతీష్ సమ్మర్ క్యాంపును. ప్రారంభించారుఈఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ సిహెచ్ మల్లేశం గౌడ్, జి ఈ సందర్భంగా జి సి ఓ జి కవిత మండల విద్యాధికారి వై రమేష్ హాజరైనారు. ఈ సందర్భంగాజూ జిల్లాలోని 10 కేజీబీవీల స్పెషలాఫీసర్లు మరియు ఓదెలా కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కే జ్యోతి బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు ఈ ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. ఈ క్యాంపులో పెద్దపల్లి జిల్లాలోని 10 కేజీబీవీల విద్యార్థినిలు మొత్తం 100 మంది కి సరిపో క్యాంపు సౌకర్యం కలదు అని ఈ క్యాంపులో డాన్స్ మ్యూజిక్ కంప్యూటర్ నేర్పించడం స్పోర్ట్స్ ఏదైనా ప్రత్యేక క్రీడా స్పీడ్ మ్యాథ్స్ స్పోకెన్ ఇంగ్లీష్ పెయింటింగ్ వంటి ఆక్టివిటీస్ నేర్పించబడతాయని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్య అధికారి జి శారద కనక రెడ్డి సతీష్ సర్పంచ్ మల్లేశం గౌడ్ జి కవిత మండల విద్యాధికారి వై రమేష్ తో పాటు గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు

## తండ్రి మందలించినందుకు ఉరి వేసుకుని మృతి చెందిన యువకుడు



ఓదెల /పెద్దపల్లి మే11(అక్షరం న్యూస్)

పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోత్కపల్లి. గ్రామంలోని జంగా రాజు 29. సంవత్సరాలు గత 4 సంవత్సరాలుగా మద్యానికి బానిసై విపరీతంగా మద్యం సేవిస్తూ ఉండేవాడు. మద్యానికి డబ్బులు కావాలని తండ్రి తోటి గొడవకు తిరగడంతో తండ్రి మందలించడంతో ఇంటి నుండి వెళ్లిపోయి. చెట్టుకు ఉరి చేసుకొని చనిపోయిన సంఘటన పోత్కపల్లి చోటుచేసుకుంది స్థానిక ఎస్ఐ దికొండ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం పోత్క పల్లి గ్రామానికి చెందిన జంగరాజు 29. సంవత్సరాలుగత రెండు సంవత్సరాలుగా మధ్యాహ్నం మద్యం సేవిస్తూ ఇంటిలో గొడవ చేసేవాడని ఈరోజు మధ్యాహ్నం డబ్బులు లేవని తండ్రితో గొడవపడి ఇంటి నుండి బయటకు వెళ్లి చెట్టుకి ఉరేసుకొని చనిపోయాడని అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చూసేసరికి మృతి చెందినాడు అని తెలిపారని తండ్రి మల్లయ్య ఇచ్చిన. ఫిర్యాదు మేరకు ఏసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ది కొండ రమేష్ తెలిపారు

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల కలలు సాకారం

- అర్హులైన ప్రతి ఆడబిడ్డకి ఇందిరమ్మ ఇల్లు
- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11( అక్షరం న్యూస్)

సుజాతనగర్ : కార్పొరేషన్ పరిధిలోని సుజాతనగర్ 21వ డివిజన్ లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సరికొండ లీల–సత్యనారాయణరాజు దంపతులు తమ సొంత ఇంటిలోకి అడుగుపెట్టడంతో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు వారికి నూతన వస్త్రాలు బహూకరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు సొంతింటి కల నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎంతో ఉపయోగపడుతుందని, రానున్న రోజుల్లో మరింత మంది పేద కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, ఇల్లు లేని ఆడబిడ్డల ఇంటి కల నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు షేక్ అబిద్ 'సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కొమారి హనుమంతరావు,సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పురేటి నరేష్, కంభంపాటి నాగేశ్వరరావు , సిపిఐ నాయకులు వీర్ల మల్లేష్' బొడ్డు కేశవరావు' గడ్డం రాజేందర్ 'యువజన కాంగ్రెస్ నాయకులు సిరికొండ చంటి, సాయిచందు మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు

## అణు విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ఎన్టిపిసి ముందడుగు

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారత ప్రభుత్వ రంగ విద్యుత్ దిగ్గజ సంస్థ ఎన్టిపిసి దేశంలో తొలి స్వతంత్ర అణు విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటుకు కీలక అడుగు వేసింది. సంస్థ తన తొలి అణు ప్రాజెక్టుకు సంబంధించిన సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని త్వరలో అణుశక్తి విభాగానికి సమర్పించి అనుమతులు కోరనుంది.2032 నాటికి కనీసం 2 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న ఎన్టిపిసి, 2047 నాటికి దేశవ్యాప్తంగా 100 గిగావాట్ల అణు సామర్థ్య లక్ష్య సాధనలో భాగస్వామ్యం కావాలని యోచిస్తోంది. ఇందులో భాగంగా గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ సహా కనీసం 14 రాష్ట్రాల్లో 30 గిగావాట్ల అణు ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని సంస్థ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.బీహార్ రాష్ట్రంలోని బంకా జిల్లాలో అణు ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల అధ్యయనానికి అక్కడి ప్రభుత్వం ఇప్పటికే అనుమతి ఇచ్చినట్లు సమాచారం. మరో రెండు రాష్ట్రాల్లో కూడా అధ్యయనాలు కొనసాగుతున్నాయి. ప్రతి అణు ప్రాజెక్టులో సగటున 700 మెగావాట్ల సామర్థ్యం గల రెండు యూనిట్లు ఏర్పాటు చేసే అవకాశముందని వర్గాలు తెలిపాయి. పరిశ్రమ అంచనాల



ప్రకారం 1 గిగావాట్ అణు విద్యుత్ సామర్థ్యం ఏర్పాటుకు రూ.15 వేల కోట్ల నుంచి రూ.20 వేల కోట్ల వరకు పెట్టుబడి అవసరమవుతుంది. ప్రస్తుతం ఎన్టిపిసి, భారత అణు విద్యుత్ సంస్థతో కలిసి రాజస్థాన్‌లో సంయుక్త భాగస్వామ్యంతో మహి బన్స్వారా అణు విద్యుత్ ప్రాజెక్టును నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.42 వేల కోట్ల పెట్టుబడి అంచనా వేయబడింది. అను విద్యుత్తు కోసం ఐదు లీటర్ల నీరు మాత్రమే చాలు. అయితే ఒక కిలోమీటర్ దూరం నివాసాలు ఉండని స్థలంలో మాత్రమే నిర్మిస్తారు.

## గోదావరిఖనిలో చర్చ్ పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఏర్పాటు



జ్యోతి నగర్, మే 11: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక 7బి కాలనీలోని జాయ్ అండ్ జాయిస్ మినిస్ట్రీస్‌లో సోమవారం పెద్దపల్లి జిల్లా పాస్టర్ల సమక్షంలో "చర్చ్ పాస్టర్స్ ఫెలోషిప్ (సీపీఎఫ్)" పేరుతో నూతన పాస్టర్స్ ఫెలోషిప్ ఆవిర్భవించింది. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఫెలోషిప్ అధ్యక్షుడిగా రెవ. డా. యం. ప్రకాష్, ఉపాధ్యక్షుడిగా పాస్టర్ ఇంజం డేవిడ్, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ జి. థామస్, సంయుక్త కార్యదర్శిగా పాస్టర్ జె. శ్రీనివాస్ పాల్, ఖజాంచిగా పాస్టర్ ఎల్. రాజేష్‌లను ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పెద్దపల్లి జిల్లా పాస్టర్లు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ పాస్టర్ల సంక్షేమం, సంఘాల ఆత్మీయ క్షేమాభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. అలాగే తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జిల్లా పాస్టర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## పాఠశాల టాయిలెట్స్ కు భూమి పూజ

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మే 11: మండలంలోని ఖి లాషా పురం లోనిప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్స్ నిర్మాణానికి ఎంఇవో రఘునందన్ రెడ్డి సోమవారం భూమి పూజ నిర్వహించారు. అలాగే పాఠశాల విద్యార్థుల



ఎన్రోల్మెంట్ కార్యక్రమంలో భాగంగా ముగ్గురు విద్యార్థులకు పాఠశాలలో కొత్త అడ్మిషన్లు కల్పించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు భారత రవీం దర్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆలేటి యాదవ రెడ్డి, సర్పంచ్ శాగ కవిత తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగరపాలక పరిధిలో 400 మంది ఎన్యుమరేటర్స్ తో జనగణ ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సోమవారం నుండి రామగుండం నగర పరిధిలో జన గణన మొదటి దశ ప్రారంభమైంది. నాలుగు వందల మంది ఎన్యుమరేటర్లు మొదటి దశలో భాగంగా హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ చేస్తుశీ డగా అరవై మంది సూపర్ వైజర్లు పర్యవేక్షిస్తున్నారు . పట్టణ ప్రణాళికా విభాగం జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు సోమవారం రామగుండం సందర్శించి జన గణన కార్యక్రమ నిర్వహణ తీరును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జన గణన జిల్లా కో ఆర్డినేటర్ శ్రీ కాంత్ , ఎ సి పి.శ్రీ హరి, ఫీల్డ్ ట్రైనర్ జి.అంజన్ కుమార్ తదితరులు ఉన్నారు

## సీతల భావనీ ఆనవాళ్లను ధ్వంసం చేసిన ముగ్గురిపై కేసు నమోదు



**●-సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టిన ఏసీపీ**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 11: మండలంలోని రామరాయనిబంగ్లా గ్రామ పంచాయతీ శివారులోని ఎర్రగడ్డతండాలో ఉన్న గిరిజన లంబాడీల కులదేవత సీతల భావని ఆనవాళ్లు (గుడి)ను ధ్వంసం చేసిన రామరాయనిబంగ్లాకు చెందిన బక్క శివరాజు, వంగ రవి, బక్క ఉప్పలయ్య అనే ముగ్గురిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమెదు చేయడంతో పాటు ఎక్స్కవేటర్ (జేసీబీ)ని సీజ్ చేశారు. గుడిని ధ్వంసం చేసిన ముగ్గురిపై ఎస్సీ, ఎస్టీ ఏస్టీ కేసు నమోదు చేయడంతో స్టేషన్ ఘనపూర్ ఏసీపీ బీమ్ శర్మ సోమవారం ఎర్రగడ్డలోని సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ ఎర్రగడ్డతండాకు చెందిన గిరిజనులతో పాటు ధ్వంసం చేసిన వారి కుటుంబ పెద్దలను జరిగిన సంఘటనపై వివరాలను అడిగి తెలుసుకు న్నారు. ఎర్రగడ్డతండాలో ఉన్న సీతల భావనీ గుడిలో సుమారు 50 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం సీతలపండుగచేసుకుంటున్నామని, అట్టి గుడిని రామరాయని బంగ్లాకు చెందిన ముగ్గురు వ్యక్తులు ఎక్స్కవేటర్ ధ్వంసం చేసి గిరిజనుల ఆత్యగౌరవాన్ని కించపర్చారని గిరిజనులు ఏసీపీకి విన్నవించారు. విచారణ కార్యక్రమంలో ఏసీపీతో పాటు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్ల రూల్స్ కాపీల దహనం

**కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్లు, వాటి రూల్స్ ను రద్దు చేసి, పాత చట్టాలనే కొనసాగించాలి!:బి ఎన్ బిక్షపతి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు**




జ్యోతి నగర్ ఎన్ టి బి సి మే 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో సోమవారం సిఐటియు ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ల రూల్స్ కాపీలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏరియా కమిటీ కన్వీనర్ మరియు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ఎన్ బిక్షపతి గారు మాట్లాడుతూ,కేంద్రంలోని నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు సంబంధించిన రూల్స్ ను 2026 మే 8న ఆమోదించి, అమల్లోకి తెస్తూ ప్రకటన చేసింది. ఈ లేబర్ కోట్లు రద్దు చేయాలని గత ఆరేండ్లలో ఐదు జాతీయ సమ్మెలు జరిగాయి. అయినా యాజమాన్యాలు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చింది. కార్మిక హక్కులను హరిస్తూ, 8 గంటల పని దినం స్థానంలో 12 గంటల వరకు పని చేయించుకునే అవకాశం కల్పిస్తూ, యూనియన్ల మనుగడకే ప్రమాదం ఏర్పరుస్తున్న, సంక్షేమ పథకాలను యాజమాన్యాల దయాదాక్షిణ్యలకు వదిలేస్తూ, కార్మిక అధికారులకు ఉన్న అధికారాలను తొలగించి కోరలు పీకిన పాములుగా చేసిన నాలుగు లేబర్ కోడ్లను వాటికి సంబంధించిన రూల్స్ ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. సిఐటియు ఎన్టిపిసి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన లేబర్ కోడ్ల రూల్స్ దహనం కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్ బిక్షపతి గీట్ల లక్ష్మారెడ్డి, ఎండి యాకూబ్, కాదాసి మల్లేష్, టి రవీందర్, అక్కపాక శంకర్, కంపెల్లి రాజయ్య, పురుషోత్తం, అశోక్, దూట భవిత్ తదితరులు పాల్గొన్నారు.




# అన్నదానం మహాభాగ్యం

**శ్రీ సీతారామ సేవాసమితి ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం..**



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 11 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం ఎన్టిపిసి కి చెందిన శ్రీ సీతారామ సేవా సమితి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. సేవా సమితి సభ్యురాలు అర్కటి రమాదేవి భర్త రామ్ చందర్, మామయ్య మైసయ్య ల జ్ఞాపకార్థం సోమవారం నాడు ఎన్టిపిసి లోని సాయి సేవా సమితి ఆశ్రమంలో నిరుపేదలు, రోగులకు అన్న ప్రసాద వితరణ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ దానాల్లో అన్నదానాన్ని మించింది లేదు.. ఆకలితో అలమటిస్తున్న పేదవారిలోనే భగవంతుడు ఉంటాడు... అలాంటి వారికి కడుపునిండా భోజనం పెడితే పరోక్షంగా పరమాత్ముడికి సేవ చేసినట్లే... ఇంతకుమించిన నిస్వార్థమైన సేవ మరొకటి లేదు... అని దాతలను పలువురు అభినందించారు. కార్యక్రమంలో సీతారామ సేవా సమితి సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, కొండ రమాదేవి తో పాటు ఆశ్రమ నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం రామగుండంలో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోండి

**2026-27 విద్యా సంవత్సరానికి 9, 11వ తరగతుల్లో ఖాళీలు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి, మే 11: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేంద్రీయ విద్యాలయం ఎన్టీపీసీ రామగుండం 2026-27 విద్యా సంవత్సరానికి 9వ తరగతి మరియు 11వ తరగతుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానించింది. మొత్తం 9వ తరగతిలో 95 సీట్లు, 11వ తరగతిలో సైన్స్, కామర్స్ విభాగాల్లో ఖాళీలు ఉన్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులు గుర్తింపు పొందిన పాఠశాలలో ప్రస్తుతం 8వ తరగతి చదువుతూ ఉండాలి. 11వ తరగతికి దరఖాస్తు చేసుకునే విద్యార్థులు గాుజ/జదీూజు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. ప్రవేశాల ఎంపిక కోసం ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షలో అకడమిక్ నైపుణ్యం, ఉత్తమ కమ్యూనికేషన్ సామర్థ్యాలు, పాఠ్యేతర కార్యకలాపాల్లో ప్రతిభ, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం మార్గదర్శకత్వం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తగిన అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. దరఖాస్తుల ప్రారంభ తేదీ మే 12 కాగా, చివరి తేదీ మే 18గా నిర్ణయించారు. విద్యార్థులు పూర్తి వివరాలతో దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

ప్రవేశాలు పూర్తిగా ఉచితంగా నిర్వహించబడతాయని, కేంద్ర ప్రభుత్వ విధానాల ప్రకారం కేవీఎస్ నిబంధనలను అనుసరించి అడ్మిషన్లు చేపడతామని ప్రిన్సిపాల్ తెలిపారు. అలాగే ఆసక్తి గల విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## గోదావరిఖని గాంధీ చౌరస్తాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన వన్ టౌన్ పోలీసులు





జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని పట్టణంలోని గాంధీ చౌరస్తా ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరాల నియంత్రణలో భాగంగా గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ల ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీసులు ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలను తనిఖీ చేసి, వాహనాల పత్రాలు పరిశీలించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని జరిమానాలు విధించారు. వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని అవగాహన కల్పించారు. అలాగే అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఆఫజాలోద్దీన్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 13న జీళ్ళచెర్వు.. 14న ఏదులాపురం రామన్నపేట క్లస్టర్ పరిధిలో ప్రజాదర్బార్

**వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి**



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరం న్యూస్)

ఖమ్మం : సామాన్యుల సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలనే సంకల్పంతో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమం పాలేరు నియోజకవర్గంలో విజయవంతంగా జరుగుతోంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పనిలేకుండా, అధికారులే నేరుగా ప్రజల వద్దకు వచ్చి వినతులు స్వీకరిస్తుండటంతో జనం నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ నెల 13న బుధవారం, 14న గురువారం మూడు ప్రధాన క్లస్టర్ల పరిధిలో నిర్వహించనున్న ప్రజా దర్బార్ల వివరాలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి వెల్లడించారు.

### బుధవారం జీళ్ళచెర్వులో..

ఈ నెల 13న బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు కూసుమంచి మండలం జీళ్ళచెర్వు క్లస్టర్ పరిధిలో ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. గ్రామంలోని స్టార్ గార్డెన్స్ ఎదురుగా ఉన్న మైదానంలో జరిగే ఈ దర్బార్‌కు జీళ్ళచెర్వుతో పాటు పోచారం, తురకగూడెం, నేలపట్ల, అగ్రహారం, కోక్యా తండా, లోక్యా తండా, ముత్యాలగూడెం, చేగొమ్మ, ధర్మతండా, మునిగేపల్లి, కేశవాపురం, కిష్టాపురం గ్రామాలకు చెందిన ప్రజలు హాజరుకావచ్చు. గురువారం ఉదయం ఏదులాపురంలో... మధ్యాహ్నం రామన్నపేటలో..గురువారం ఉదయం 8 గంటలకు ఏదులాపురం మున్సిపాలిటీ క్లస్టర్-1 పరిధిలోని 15 వార్డుల (1,2,3,4,5,18,19,20,21,22,23,24,30,31,32) ప్రజల కోసం 22వ వార్డు సత్యనారాయణపురంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం ఉంటుంది. అనంతరం మధ్యాహ్నం 3 గంటలకు రామన్నపేట క్లస్టర్ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో దర్బార్ నిర్వహిస్తారు. 1వ డివిజన్ కైకొండాయిగూడెం, 59వ డివిజన్ దానవాయిగూడెం, 60వ డివిజన్ రామన్నపేట ప్రజలు ఇక్కడ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చు.

### వేదికలపైనే పరిష్కారం..

ప్రధానంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పరిష్కార దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని ఇప్పటికే మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు ఈ వేదికలపై అందుబాటులో ఉంటారు. ప్రజల ప్రతి విన్నపాన్ని నేరుగా పర్యవేక్షిస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## శాంతియుతంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలి

**బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్.**



మంచిర్యాల జిల్లా/మందమర్రి/మే 11/అక్షరం న్యూస్ -:

బక్రీద్ పండుగను మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ కోరారు. మంగళవారం పట్టణంలోని మందమర్రి సర్కిల్ పోలీస్ కార్యాలయంలో మాంసం విక్రయదారులు, గోరక్షక దళ సభ్యులు, వెటర్నరీ వైద్యులు మరియు మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిషిద్ధ జంతువులను వధించకూడదని, చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఏసిపి హెచ్చరించారు. వధించే జంతువులకు వెటర్నరీ వైద్యుల ద్వారా తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ధృవీకరణ పత్రం పొందాలని సూచించారు. పారిశుధ్యంపై జాగ్రత్త గా ఉండాలని, పండుగ సమయంలో వ్యర్థాలను రోడ్లపై వేయకుండా, మున్సిపల్ నిబంధనల ప్రకారం పారవేయాలని శానిటరీ ఇన్‌స్పెక్టరుకు మరియు నిర్వాహకులకు ఆదేశాలిచ్చారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, స్వయంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని గోరక్షక సభ్యులకు సూచించారు. ఈసమావేశంలో మందమర్రి సిఐ పర్స రమేష్, ఎస్ఐ గోపతి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి నా ప్రధాన ధ్యేయం.. ఎమ్మెల్యే జారె ఆదినారాయణ






ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరం న్యూస్)

అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల సంక్షేమం మరియు గ్రామీణాభివృద్ధి కోసం ఎమ్మెల్యే జారె ఆదినారాయణలి నిరంతరం కృషి చేస్తున్నారు ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ సచివాలయంలో పలు శాఖల అధికారులను కలిసి నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై వినతిపత్రాలు సమర్పించారుఈ సందర్భంగా పంచాయతి రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ శ్రీమతి డి. దివ్య గారిని కలిసి గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి పంచాయతీల సమస్యలు అంగన్వాడి సమస్యలు తదితర అంశాలపై వినతిపత్రాన్ని అందజేశారుఅదేవిధంగా సచివాలయంలోని ముఖ్యమంత్రి సహాయనిధి విభాగాన్ని సందర్శించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట నియోజకవర్గంలోని అనారోగ్య బాధిత కుటుంబాల నుంచి వచ్చిన 129 దరఖాస్తులను సంబంధిత అధికారులకు అందజేశారు.

# రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు



**●చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు : గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ హెచ్చరిక**
**●రౌడీ షీటర్లకు యూరిన్ నార్కోటిక్ పరీక్షలు**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రౌడీ షీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ హెచ్చరించారు. సోమవారం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో గోదావరిఖని వన్‌టౌన్, టూ టౌన్, రామగుండం సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లు,నేరచరిత్ర కలిగిన వ్యక్తులు, చెడు నడవడిక కలిగిన వారితో కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీ షీటర్ల ప్రవర్తనలో మార్పు తీసుకురావడానికి ఈ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రౌడీ షీటర్ల నేరచరిత్ర, వారిపై ఉన్న కేసుల వివరాలు,ప్రస్తుత జీవన విధానం, ఉద్యోగ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రోజువారీ పనులు ముగించుకున్న తరువాత నేరుగా ఇంటికి వెళ్లాలని, అనవసరంగా రోడ్లపై తిరగవద్దని సూచించారు. ఎవరినైనా ఇబ్బంది పెట్టినట్లు ఫిర్యాదు అందితే తీవ్ర చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఇకపై రౌడీ షీటర్లు ఎలాంటి నేర కార్యకలాపాల్లో పాల్గొనకూడదని సూచించారు.ఈ కౌన్సిలింగ్‌కు హాజరైన వారిలో ఎవరైనా భవిష్యత్తులో నేరాల్లో పాల్గొంటే చట్టంలోని సంబంధిత యాక్టుల ప్రకారం శాశ్వతంగా జైలు జీవితం గడపాల్సి వస్తుందని ఏసీపీ హెచ్చరించారు.ఈ సందర్భంగా చాలా కాలంగా రౌడీ షీట్ ఓపెన్ అయి ఉండి, గత పది సంవత్సరాలుగా ఎలాంటి నేరాల్లో పాల్గొనకుండా సత్ప్రవర్తనతో ఉన్న వ్యక్తులను గుర్తించి వారి రౌడీ షీట్లను తొలగించే ప్రయత్నం చేస్తామని తెలిపారు.సైకియాట్రిస్ట్ డాక్టర్ రవి వర్మ మాట్లాడుతూ, నేరప్రవర్తనకు దూరంగా ఉండి బాధ్యతాయుతమైన జీవితం గడపాలని సూచించారు.కోప నియంత్రణ,మానసిక ఒత్తిడి,సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడంతో పాటు కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. సమాజంలో మంచి పౌరులుగా మారి ప్రశాంత జీవనం గడపాలని డాక్టర్ రవి వర్మ తెలిపారు.గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో,నేరాల నియంత్రణలో భాగంగా రౌడీ షీటర్లకు యూరిన్ టెస్ట్ ద్వారా నార్కోటిక్ పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షల్లో మత్తు పదార్థాల వినియోగం నిర్ధారణ అయిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా మత్తు పదార్థాల బారిన పడిన వారిని చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచేందుకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించడంతో పాటు అవసరమైతే డీ-అడిక్షన్ సెంటర్లకు తరలించి చికిత్స అందించే చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, రామగుండం సీఐ కృష్ణకుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్‌రావు, సైకియాట్రిస్ట్ డాక్టర్ రవివర్మ, సబ్‌డివిజన్ ఎస్‌ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ : రామగుండం సీఐ కృష్ణ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్


రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, రామగుండం కమిషనరేట్ పరిధిలోని ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో గల పీకే రామయ్య కాలనీలో సీఐ కృష్ణకుమార్, ఎస్‌ఐ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసులు కాలనీలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు.సరైన పత్రాలు లేని,నంబర్ ప్లేట్ లేని మొత్తం 65 ద్విచక్ర వాహనాలు,3 ఆటోలు మరియు 1 కారును తనిఖీ చేసి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై జరిమానాలు విధించారు.సీఐ మాట్లాడుతూ, ప్రతి ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించాల్సిందేనని తెలిపారు.నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు.వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలు,ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వెంట ఉంచుకోవాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని హెచ్చరించారు.నంబర్ ప్లేట్ లేకుండా లేదా నంబర్ ప్లేట్‌పై ఉన్న అక్షరాలను తొలగించడం నేరమని తెలిపారు.ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్ట విరుద్ధమని,మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.కాలనీలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చినా లేదా అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల వివరాలు తెలుసుకోవాలని, నేరప్రవృత్తి కలిగిన వ్యక్తులకు ఆశ్రయం కల్పించడం కూడా నేరమని తెలిపారు.సైబర్ మోసాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో, అపరిచితుల నుండి వచ్చే ఫోన్ కాల్స్‌కు స్పందించకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మొబైల్ ఫోన్‌లకు వచ్చే ఓటీపీ వివరాలను ఎవరికీ చెప్పరాదని హెచ్చరించారు. ఏదైనా సైబర్ మోసం జరిగినట్లు గుర్తించిన వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.దొంగతనాల నివారణ కోసం ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ, “ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం” అని పేర్కొన్నారు. దొంగతనాలు, ప్రమాదాలు,గొడవలు జరిగినప్పుడు నిందితులను సీసీ కెమెరాల సహాయంతో సులభంగా గుర్తించి పట్టుకోవచ్చని తెలిపారు.ఎవరైనా విహారయాత్రలు, తీర్థయాత్రలు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌కు లేదా 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ కృష్ణకుమార్, గోదావరిఖని వన్‌టౌన్ సీఐ-2 అఫ్జలోద్దీన్, ఎన్టీపీసీ ఎస్‌ఐ ఉదయ్ కిరణ్, లచ్చన్న మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# విదేశాల పర్యటన ముగించుకొని విచ్చేసిన

- తుంబూరి దయాకర్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన..
- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పరికపల్లి శ్రీను



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 వైరా (అక్షరం న్యూస్)

విదేశాల పర్యటన విజయవంతంగా ముగించుకొని ఖమ్మం కు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పరికపల్లి శ్రీనివాసరావు కలిసి పుష్పగుచ్ఛం అందజేసిఘన స్వాగతం పలికారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ లో సమ్మర్ క్యాంప్ ప్రారంభం



మంచిర్యాల జిల్లా/మందమర్రి/ మే 11/ అక్షరం న్యూస్ -:

మందమర్రి పట్టణంలోని పి.ఎం.శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ లో 15 రోజుల పాటు జరిగే ‘సమ్మర్ క్యాంప్ -- 2026’ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ శిబిరం విద్యార్థుల్లో సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల తహసీల్దార్ సతీష్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, మండల విద్యాధికారి రాథోడ్ రమేష్, ఏ.ఏ.పి.ఏ.సి చైర్మన్లు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సమ్మర్ క్యాంప్ మే 11 నుండి మే 25 వరకు కొనసాగుతుందనీ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, డాన్స్, యోగా, స్టిచింగ్, ఇండోర్ గేమ్స్ వంటి పలు వినూత్న కార్యక్రమాలు విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరచడానికి నిర్వహించబడనున్నాయన్నారు. విద్యార్థుల సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడమే ఈ శిబిరం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

# ఇండ్ల గణన కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- జన గణన 2027లో భాగంగా మే 11 నుండి జూన్ 9 వరకు తొలి దశ “ఇండ్ల గణన” నిర్వహణ..
- ప్రతి ఇంటికి ఎన్యుమరేటర్లు వచ్చి కుటుంబ వివరాలు సేకరణ..
- ప్రజలు అందించే సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుంది..
- ప్రభుత్వ పథకాలు కోల్పోతామనే అపోహలు అవసరం లేదు..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరం న్యూస్)

జన గణన -- 2027 లో భాగంగా తొలి దశ ప్రక్రియ అయిన “ఇండ్ల గణన” కార్యక్రమం జిల్లాలో మే 11 నుండి జూన్ 9 వరకు నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమం సందర్భంగా ఎన్యుమరేటర్లు ప్రతి గృహానికి వచ్చి కుటుంబ వివరాలను సేకరిస్తారని తెలిపారు. ప్రజలు పూర్తి సరైన సమాచారాన్ని అందించి ఇండ్ల గణన కార్యక్రమానికి సహకరించాలని కోరారు.ఇప్పటికే పొందుతున్న ప్రభుత్వ పథకాలు కోల్పోతామనే అపోహలు అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తెలియజేసే వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.సేకరించిన సమాచారం భారత దేశ భవిష్యత్ ప్రణాళికలు రూపొందించడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కావున జిల్లా ప్రజలందరూ తమ ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సరైన సమాచారాన్ని అందించి ఇండ్ల గణన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.



# దివ్యాంగునికి ఎలక్ట్రికల్ బైక్ అందజేత





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 /తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన ఆదూరి నాగేశ్వరావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి దివ్యాంగుడిగా మారాడు. ఆయనకు సహాయార్థం దాత తొండపు సైదేశ్వరరావు (ఎన్ ఆర్ ఐ) సహకారంతో ఎలక్ట్రికల్ బైక్‌ను అంజనాపురం గ్రామ సర్పంచ్ నల్లగొర్ల రాధా కృష్ణయ్య , ఉపసర్పంచ్ కేతినేని చలపతిరావు ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కేతినేని వెంకటరామారావు, నల్లగొర్ల నర్సింహా, కిన్నెరా వెంకటేశ్వర్లు, కేతినేని నరేష్, చందా వెంకటేశ్వర్లు, వంగూరి బాలయ్య, అఖిల్,బంటి, పాముల వెంకటేశ్వర్లు,అనిల్, తేజ, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సేంద్రియ ఎరువులు వాడి నేలతల్లి ఆరోగ్యం కాపాడాలి

- అసోసియేట్ డీన్ వ్యవసాయ కళాశాల అశ్వారావుపేట కాలేజీ డా. హేమంత్ కుమార్




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 తల్లాడ (అక్షరం న్యూస్)

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల అశ్వరావుపేట అసో సియేట్ డీన్ డా. జె. హేమంత కుమార్ మరియు డా. ఎ. శ్రీజన్ తల్లాడ మండలంలోని నూతనకల్ గ్రామంలో సోమవారం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా. జె. హేమంత్ కుమార్ మాట్లాడుతూ రైతు సోదరులు ఈ ఆరు ముఖ్య అంశాలపై దృష్టి సారించి, రాబోయే వానాకాల పంట సాగుకు సమాయత్తం కావాలని సూచించారు. అలాగే వివిధ పంటల్లో చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు వివరిస్తూ తగు సూచనలు అందించారు.డా. ఎ. శ్రీజన్ సేంద్రియ వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించుటంతో పాటు మార్కెట్లో గిరాకీ ఉన్న వరిరకాలతో పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా గంగదేవిపాడు సొసైటీ చైర్మన్ తూము. వీరభద్ర రావు మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయం, సిఫారసు చేసిన మేరకు ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి, సాగునీటి ఆదా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని రైతులను కోరారు. రైతులు పంట మార్పిడి పాటించాలని వరి పంట యొక్క విస్తీర్ణాన్ని తగ్గించాలని ఆయిల్ పామ్ పంట సాగును పెంచాల్సిన అవసరం చాలా ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్, తల్లాడ ఎంపీడీవో ఎ. శ్రీధర్ రాజు, నూతనకల్ సర్పంచ్ టి. శ్రీదేవి రమేశ్, వెంగన్నపేట సర్పంచ్ బి. మౌనిక బాలకృష్ణ, వ్యవసాయ విస్తరణాధికారి ఆర్. త్రివేణి హార్టీకల్చర్ విస్తరణాధికారి వినోద, పంచాయతీ కార్యదర్శి ఎస్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.రైతు సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గరికపాడు సొసైటీ చైర్మన్‌గా కృష్ణారెడ్డి బాధ్యతలు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 వైరా (అక్షరం న్యూస్)

వైరా మండల పరిధిలోని గరికపాడు సొసైటీ పీఏసీఎస్ ఛైర్మన్‌గా అయిలూరి కృష్ణారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పాలకవర్గాల రద్దుపై ప్రభుత్వం ఇచ్చిన జీవోను హైకోర్టు కొట్టివేయడంతో ఆయన పదవి పునరుద్ధరణ పొందింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే తన ప్రథమ ప్రాధాన్యమని, సాగు అవసరాలు తీర్చడంలో అంకితభావంతో పనిచేస్తానని పేర్కొన్నారు. బాధ్యతలు చేపట్టిన కృష్ణారెడ్డిని పలువురు రైతులు అభినందించారు.

# దళిత యువకుడి హత్య కేసు ఛేదన

- ముగ్గురు నిందితుల అరెస్ట్ -- టాటా జెస్ట్ కారు,మొబైల్ ఫోన్లు స్వాధీనం
- గోదావరిఖని-XX టౌన్ పోలీసుల చాకచక్యంతో కేసు వేగంగా పరిష్కారం



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గోదావరిఖని-×× టౌన్ పోలీసులు దళిత యువకుడు జూల వంశీ హత్య కేసును వేగంగా ఛేదించి ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, గోదావరిఖని-×× టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావుతో కలిసి నిందితుల అరెస్ట్ వివరాలను వెల్లడించారు.ఈ కేసును గోదావరిఖని ఏసీపీ పర్యవేక్షణలో గోదావరిఖని-×× టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసులో ఫిర్యాదుదారు సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన శ్రీమతి జూల శంకరమ్మ తన కుమారుడు జూల వంశీ (ఎస్సీ -- మాదిగ) 29-04-2026 తేదీన ఇంటి నుండి వెళ్లి కనిపించకుండా పోయాడని 01-05-2026న గోదావరిఖని-×× టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు మ్యాన్ మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా పోలీసులు సీడీఆర్, మొబైల్ కాల్ వివరాలను పరిశీలించగా ూ1 అలేఖ్య,ూ2 నీలం నవీన్,ూ3 బుర్ర భాస్కర్‌లపై అనుమానం వ్యక్తమైంది.వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, ముగ్గురు కలిసి వంశీని హత్య చేసినట్లు ఒప్పుకున్నారని ఏసీపీ తెలిపారు.

వివరాల్లోకి వెళితే...మృతుడు జూల వంశీ మరియు ూ1 అలేఖ్య పదో తరగతి సమయంలో ప్రేమించుకున్నారు. అనంతరం అలేఖ్య, ూ2 నీలం నవీన్‌ను ప్రేమ వివాహం చేసుకుంది.అయితే 2025 ఫిబ్రవరిలో జరిగిన పదో తరగతి గెట్ టు గెదర్ కార్యక్రమం అనంతరం వంశీ,అలేఖ్య మొబైల్ నంబర్ తీసుకుని ప్రేమ పేరుతో తరచూ ఫోన్ కాల్స్,మెసేజ్‌లు చేస్తూ వేధింపులకు గురి చేశాడు.అంతేకాకుండా వంశీ మూడు సార్లు అలేఖ్య ఫ్లాట్‌కు వెళ్లి గొడవలకు దిగగా,ూ2 నీలం నవీన్ మరియు ూ3 బుర్ర భాస్కర్ అక్కడికి చేరుకుని అతడిని మందలించి పంపించినట్లు విచారణలో వెల్లడైంది.ఈ విషయాలను అలేఖ్య తన భర్త నవీన్ మరియు భాస్కర్‌కు తెలియజేయడంతో ముగ్గురు కలిసి వంశీని హత్య చేయాలని కుట్ర పన్నారు.పథకం ప్రకారం అలేఖ్య, భాస్కర్ ఫోన్ చేసి వంశీని హైదరాబాద్‌కు రప్పించారు.30-04-2026 తేదీన వంశీ ముందుగా అలేఖ్య ఫ్లాట్‌కు వెళ్లగా,అక్కడి నుండి ముగ్గురు కలిసి భాస్కర్‌కు చెందిన టాటా జెస్ట్ కారులో అతని ఫ్లాట్‌కు వెళ్లారు. అదే సమయంలో నీలం నవీన్‌పై అనుమానం రాకుండా ఉండేందుకు తాను డ్యూటీకి వెళు_తున్నానని చెప్పినట్లు విచారణలో వెల్లడైంది.తర్వాత భాస్కర్ తన ఫ్లాట్‌లో వంశీకి మద్యం తాగించి గొడవకు దిగాడు. అనంతరం ముందుగానే సిద్ధం చేసుకున్న కత్తితో వంశీ ఛాతి,మెడ భాగాల్లో విచక్షణారహితంగా పొడవడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

హత్య అనంతరం అలేఖ్య ఫోన్ ద్వారా నీలం నవీన్‌కు సమాచారం ఇవ్వగా, నవీన్ అక్కడికి చేరుకుని భాస్కర్‌తో కలిసి గదిలోని రక్తపు ఆనవాళ్లను లైజాల్‌తో శుభ్రం చేసినట్లు వెల్లడైంది.అనంతరం భాస్కర్, నవీన్ కలిసి మృతదేహాన్ని ప్లాస్టిక్ కవర్లు మరియు మ్యాట్‌లో చుట్టి కారులో ఉంచారు.తరువాత భాస్కర్ ఒక్కడే టాటా జెస్ట్ కారు నంబర్ ూ-07-ఖ-6753లో మృతదేహాన్ని మంథని మండలం గాడుదులగండి ప్రాంతానికి తీసుకెళ్లి రోడ్డు పక్కనున్న లోయలో పడవేసినట్లు నిందితులు ఒప్పుకున్నారని ఏసీపీ తెలిపారు.నిందితుల వద్ద నుండి ఒక టాటా జెస్ట్ కారు మరియు ఐదు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# జనగణన హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో ఎన్యూమరేట్లకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

- జనగణన ప్రక్రియను పూర్తి పారదర్శకంగా, ఖచ్చితత్వంతో నిర్వహించాలి..
- సెన్సస్--2027 విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలి..
- అభివృద్ధికి ఆధారమైన జనగణనలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి..
- కొణిజర్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న జనగణన ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరం న్యూస్)

దేశ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో అత్యంత కీలకమైన జనగణన 2027 హౌస్ లిస్టింగ్ కార్యక్రమం సోమవారం నుంచి ప్రారంభం అయిందని, ఇంటికి వచ్చే ఎన్యూమరేట్లకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ పరిధిలోని కొణిజర్ల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సెన్సస్--2027 జనగణన ప్రక్రియను సోమవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామంలోని ఎస్సీ కాలనీలు సహా పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి సేకరిస్తున్న జనాభా వివరాలు, కుటుంబ గణాంకాల నమోదు విధానాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సూపర్వైజర్లు, ఎన్యూమరేటర్లు, వార్డ్ అధికారులు నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియపై వివరణ తీసుకొని పలు సూచనలు చేశారు.

ప్రతి ఇంటి సమాచారం సరైన రీతిలో నమోదు చేయడంతో పాటు ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఖచ్చితత్వంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి జనగణన 2027 హౌస్ లిస్టింగ్ కార్యక్రమం సోమవారం ప్రారంభం అయిందని, ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వచ్చి ప్రజల నుంచి వివరాలు సేకరిస్తారని, ఈ ప్రక్రియకు ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.జనగణన ద్వారా సేకరించే సమాచారం ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుకు, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు మూలాధారంగా ఉపయోగపడుతుందని తెలిపారు. జనాభా, కుటుంబాల సామాజిక ఆర్థిక పరిస్థితులు, విద్య, ఉపాధి, నివాస సదుపాయాలు, మౌళిక వసతులు, తదితర అంశాలపై సమగ్ర సమాచారం అందుబాటులోకి రావడం ద్వారా ప్రజల అవసరాలకు అనుగుణంగా పథకాలను రూపొందించేందుకు ప్రభుత్వంకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు.జనగణనలో సేకరించే ప్రతి సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుందని, వ్యక్తిగత వివరాలను ఇతర అవసరాలకు వినియోగించబోమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎటువంటి అపోహాలకు లోనుకాకుండా జనగణన సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా సరైన సమాచారాన్ని అందించడం ద్వారా దేశ అభివృద్ధికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.మన సమాచారం -- మన భవిష్యత్తు అనే భావనతో ప్రతి పౌరుడు జనగణనలో చురుకుగా పాల్గొనాలని జిల్లా కలెక్టర్ సూచించారు. దేశ ప్రగతికి ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని, సమగ్ర గణాంకాల ఆధారంగానే అభివృద్ధి కార్యాచరణలు సమర్థవంతంగా అమలవుతాయని తెలిపారు.జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ జనగణన ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంచాలని, గ్రామ పంచాయతీలు, మండలాలు, మున్సిపాలిటీలు, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.విద్యాసంస్థలు, స్వయం సహాయక సంఘాలు, యువజన సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు.జనగణన సిబ్బంది ప్రజలతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, ఇంటింటికి వెళ్లే సమయంలో అధికారిక గుర్తింపు కార్డులు ధరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సర్వే సమయంలో ప్రజలు అడిగే సందేహాలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని, సమాచార సేకరణలో పారదర్శకత పాటించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో సీపీఓ శ్రీనివాస్, తహసీల్దారు అరుణ, ఎంపీఓ ఉపేంద్రయ్య, గ్రామ సర్పంచ్ బూదె పుష్పవతి ఉపేందర్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో 11 పతకాలను గెలుపొందిన..

• భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరం న్యూస్)

హనుమకొండలోని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో నిన్నటితో ముగిసిన తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర త్రో అండ్ జేమ్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు .మొత్తం 12 మంది క్రీడాకారులు పాల్గొని 11 పతకాలను కైవసం చేసుకున్నారు. ఇందులో:3 బంగారు పతకాలు,4 రజత పతకాలు, 4 కాంస్య పతకాలు ఉన్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె. మహీధర్ తెలిపారు.ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులను మరియు అథ్లెటిక్ కోచ్ లు డి మల్లికార్జున్, పి నాగేందర్ లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడల అధికారి ఎం. పరంధామ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె. సారంగపాణి, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు గొట్టపు రాధాకృష్ణ అభినందించారు. పతక విజేతల వివరాలుబంగారు పతక విజేతలు:రామవరం కు చెందిన ఎస్.కే. రియాజ్ పాషా -- డిస్కస్ త్రో, కొత్తగూడెం చెందిన బి పల్లవి, హేమర్ త్రో, భద్రాచలం చెందిన సిహెచ్ నికిత, డిస్కస్ త్రో బంగారు పథకాలు.రజత పతక విజేతలు:పాల్వంచకు చెందిన ఎం. సుభాష్, జావెలిన్ త్రో, రామవరం కు చెందిన ఎస్కే.రియాజ్ పాషా,షాట్ పుట్, కొత్తగూడెం చెందిన సిహెచ్. వేదశ్రీ షార్ట్ పుట్, భద్రాచలం చెందిన సిహెచ్ నికిత జావెలిన్ త్రో, రజత పథకాలు

**కాంస్య పతక విజేతలు..**

అశ్వరావుపేటకు చెందిన తాటి సందీప్,లాంగ్ జంప్ లో కాంస్య పథకం , పాల్వంచకు చెందిన ఎం సుభాష్ షాట్ పుట్ లో, కొత్తగూడెం చెందిన ఐ. జయ సాయి 400 మీటర్లు, మధుప్రియ షాట్ పుట్ లో కాంస్య పథకం గెలుపొందారని తెలిపారు.

# వైరా బస్టాండ్‌ను సందర్శించిన డీఎంలు



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 వైరా (అక్షరం న్యూస్)

వైరా: ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్, మధిర డిపో మేనేజర్ రామయ్యలు సోమవారం వైరా బస్టాండ్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లోని మౌలిక వసతులను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం బస్టాండ్‌కు వచ్చిన పలు బస్సులను ప్లాట్ ఫామ్ కు వచ్చి ప్రయాణికులు ఎక్కేంతసేపు ఉంటున్నాయా ప్రయాణికులకు బస్సులలో సౌకర్యంగా ఉంటుందా తదితర విషయాలపై వారు సమీక్షించారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

•జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

•ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11( అక్షరం న్యూస్)

ప్రజలు సమస్యలు తెలుపుతూ సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.

కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.తల్లాడ మండలం కలకొడిమ గ్రామానికి చెందిన మనుబోలు రామారావు తన ఇంటికి వెళ్లే పంచాయతీ రోడ్డుకి ముళ్ళ కంప వేసి ప్రజా రహదారిని అడ్డగించడం గురించి ఫిర్యాదు చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మధిర మండలం వెంకటాపురం, వంగవీడు, సిరిపురం గ్రామాలకు చెందిన పలు రైతులు పాలవాగు తర్వాత వచ్చు భగవానుల పురం గ్రామం వెళ్ళు స్టేజి నుండి ఆర్ అండ్ బి రోడ్డు ఎడం ప్రక్కన వరద వెళ్ళుటకు వేసిన పైపులు గత ఏడాది డ్యామేజ్ అయ్యాయని, ఒకవైపు మాత్రమే మళ్లీ పైపులు వేసారని రెండోవైపు పూడ్చివేసారని దానివల్ల వర్షం పడినప్పుడు నీరు వాగు వైపుకు రావటం లేదని, పాత పైపులు తీయకపోతే తమకు చాలా నష్టం జరుగుతుందని న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సత్తుపల్లి ఈఈ ఆర్ అండ్ బి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం పట్టణానికి చెందిన పగిళ్ళ రాము తనకు దివ్యాంగుల కోటాలో మీసేవ సెంటర్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడిఎంకు రాస్తూ అవకాశం మేరకు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఖమ్మం జిల్లా అధ్యక్షులు డి. నాగరాజు ఖమ్మం నగరానికి చెందినటువంటి నిరుపేద దివ్యాంగుల కుటుంబానికి చెందిన పదిమంది దివ్యాంగులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ రెండవ జాబితాలో పరిశీలించి అర్హత మేరకు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు లక్ష్యాలను ప్రతి శాఖ పూర్తి చేయాలి





• జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

•ప్రతి శాఖకు నోడల్ అధికారిని నియమించి ఉద్యోగులను సభ్యత్వ నమోదుకు ప్రోత్సహించాలి..

•200 మందికి పైగా ఉద్యోగులు ఉన్న శాఖలు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరం న్యూస్)

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు లక్ష్యాలను ప్రతి శాఖ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదుకు అధికారులు పూర్తి సహకారం అందించాలని, ప్రతి శాఖలోని ఉద్యోగులను సభ్యత్వం నమోదు చేసుకునేలా ప్రోత్సహించాలనిసూచించారు. ప్రతి శాఖకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి సభ్యత్వ నమోదు ప్రక్రియను పర్యవేక్షించాలని, ప్రతి శాఖకు లక్ష్యాలను నిర్ధారించి వాటిని పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి అధికారి స్వయంగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని సూచించారు.అత్యవసర సమయాల్లో రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ఎంతో ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల నుంచి కనీసం సుమారు వెయ్యి సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకోవాలని తెలిపారు. ముఖ్యంగా రెవెన్యూ, విద్య, వైద్య ఆరోగ్య, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ఆర్ అండ్ బి తదితర శాఖలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. 200 మందికి పైగా ఉద్యోగులు ఉన్న శాఖలు రెడ్ క్రాస్ సొసైటీ సభ్యత్వాల నమోదుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# దేవుడు వరం ఇచ్చినా పూజారి కనికరం లేదు





• వైరా మార్కెట్ గోదాముల్లో లక్షల ఖాళీ గన్ని సంచులు ...

• వారం రోజులు గా సంచులు కోసం

• వైరా మండల రైతులు ఎదురుచూపులు ..

• మూడు రోజుల గా అధికారులు చూట్టూ తిరుగుతున్న గన్నవరం రైతులు ..

• జిల్లా సివిల్ సప్లయ్ డియం చెప్పిన

• గన్ని సంచులు ఇవ్వని సిబ్బంది ..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 వైరా (అక్షరం న్యూస్)

వైరా:- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది గన్ని సంచులు ఇండెంట్ కూడా సకాలంలో పంపించకపోవడం తో రైతులు గన్ని సంచులు కోసం వారం రోజులు నుంచి వైరా మార్కెట్ గోదాములు దగ్గర కి రావడం ఖాలి చేతులతో వెనుతిరిగి వెళ్ళడం జరుగుతుంది, శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గన్ని సంచులు కోసం ఎదురు చూసి గన్ని సంచులు ఇవ్వకపోవడం తో రైతు సంఘం ఆధ్వర్యంలో సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ దృష్టి కి రైతులు గన్ని సంచులు సమస్య తీసుకు వెళ్ళారు. ఆదివారం,సోమవారం రెండు రోజుల వరుస గా గన్ని సంచులు కోసం రైతులు వైరా మండల కేంద్రము కు వచ్చిన ఫలితం లేదు, కొనుగోలు సిబ్బంది గన్ని సంచులు లేవు మరల వస్తే ఇస్తాం అని సమాధానం దాటవేశారు. వైరా మార్కెట్ లో గన్ని సంచులు నిల్వ ఉంచిన గోదాములు లో మాత్రం లక్షల సంఖ్యలో గన్ని సంచులు రైతుల కండ్లు కు కన్పించాయి , గన్ని సంచులు సమస్య జిల్లా సివిల్ సప్లయ్ డియం దృష్టి కి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఫోన్ ద్వారా వివరించారు, డియం స్పందించి కొనుగోలు సిబ్బంది ఇండెంట్ పంపిణీ ఐదు నిమిషాల్లో గోదాముల్లో ఉన్న గన్ని సంచులు రైతులకు అందిస్తామని అవసరమైతే వైరా మార్కెట్ గన్ని సంచులు ఇంచార్జీ మాట్లాడించి గన్ని సంచులు రైతులు తీసుకువెళ్ళండి అని చెప్పిన ఇంచార్జీ అందుబాటులో కి రాలేదు. గన్నవరం రైతులు ఐకెపి కార్యాలయం కు వెళ్ళి ఎపిఎం ఎదుట బైఠాయించి తమకు గన్ని సంచులు ఇచ్చే వరకు కదలం అని నిరసన వ్యక్తం చేశారు. ఎపిఎం మంగళవారం ఉదయం 10 గంటల లోపు గన్ని సంచులు రైతులకు అందిస్తామని హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గన్ని సంచులు సరఫరా లో కూడా రాజకీయ జోక్యం పెరగడంతో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న సిబ్బంది సిరీయల్ ప్రకారం కాకుండా రాజకీయ పలుకుబడి ఉన్న పెద్దలకు మాత్రమే గన్ని సంచులు ముందస్తు ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు, జిల్లా సివిల్ సప్లయ్ డియం అవరమైన గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయి అని ప్రకటన చేస్తే స్థానిక అధికారులు గన్ని సంచులు కృత్రిమ కోరత సృష్టించి రైతులను ఇబ్బందులు కి గురి చేయడం సరికాదని అన్నారు. అకాల వర్షాల నేపథ్యంలో రైతులు ధాన్యం బస్తాలు కటాలు వేస్తే సురక్షిత ప్రాంతాలకు తరిలించే ప్రయత్నం చేస్తారు అని అన్నారు. జిల్లా మంత్రులు రెండు మూడు రోజులు పూర్తి దృష్టి పెట్టి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు, ఎండల తీవ్రత పెరుగుతుంది, మరోవైపు వర్షం రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది అని రైతులు పంట విక్రయించడం కోసం నానా యాతన పడుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మాజీ ఎంపీపీ బొంతు సమత, రైతులు బుగ్గ వెంకటేశ్వరరావు, పుల్లారెడ్డి, కృష్ణ, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టలో పాల్గొనడం నా అదృష్టం

• గంగమ్మ తల్లి దేవతా ప్రతిష్టాపన

•కార్యక్రమంలో మేకల మల్లి బాబు యాదవ్...





ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరం న్యూస్)

వైరా మండలం అష్టగుర్తి గ్రామంలో, మరియు ఖమ్మం కార్పొరేషన్ 1వ డివిజన్ కైకొండాయిగూడెం గ్రామంలో వైశాఖ నవమి, సోమవారం నాడు యాదవుల ఆరాధ్య దేవత, ఇలవేల్పు గంగమ్మ తల్లి ఆలయాలలో నూతన విగ్రహాలను ప్రతిష్టించడం జరిగింది. అఖిల భారత యాదవ మహాసభ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్, మాజీవైరా మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మ రోశయ్య స్వగ్రామమైన అష్ట గుర్తి గ్రామంలో గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి వారిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ యాదవులు ఉన్న ప్రతి గ్రామంలో, కనీసం ఐదు ఇండ్లు ఉన్నప్పటికీ ఆ గ్రామంలో గంగమ్మ తల్లిని ప్రతిష్టించుకోవడం ఆనవాయితీగా ఉందని, గంగమ్మ తల్లి చల్లని చూపుల వల్ల పాడి పంటలు, సస్యశ్యామలంగా ఉంటాయని, ప్రశాంతమైన వాతావరణంలో గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని అనాది నుండి మేమంతా నమ్ముతుంటామని, రెండు చోట్ల ఒకే రోజున గంగమ్మ తల్లి ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని సేవించుకోవడం యాదవ జాతిలో పుట్టడం నా అదృష్టం గా భావిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రతి ఇంట బోనాలతో, డప్పులు వాయిద్యాలతో ఊరేగింపు కార్యక్రమంతో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మోరి మేకలకోటయ్య, రాచ బంటి నాగరాజు, వాగదాని వల రాజు మంచాల రామారావు కొర్రి లక్ష్మయ్య, పిన్నబోయిన రమేష్ గుంటి వెంకన్న, మంచాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చీమల చెరువు నీటిని వృధాగా వదులుతున్నారు

• పరిశీలించి చర్యలు తీసుకోండి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన కలవచర్ల గ్రామస్తులు



రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామపంచాయితీ పరిధిలో ఉన్న చీమలచెరువు నీటిని చేపల వేట కోసం వృథాగా బయటకు వదులుతున్నారని సోమవారం గ్రామస్తులు మండల తహసీల్దార్ మల్లాది సుమన్ కీ ఫిర్యాదు చేసి వినతిపత్రం అందజేశారు.గ్రామస్తుల వివరాల ప్రకారం ప్రస్తుతం చీమలచెరువు పూర్తిగా నిండి ఉండగా, చేపలు పట్టేందుకు కల్వచర్ల గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు చెరువును ఇతర గ్రామాల వారికి లీజుకి ఇచ్చినట్లు తెలిపారు. చేపల వేట కోసం చెరువులోని నీటిని తూముల ద్వారా బయటకు వదులుతున్నారని ఆరోపించారు.ఇలా చెరువు నీరు వృథాగా పోతే భవిష్యత్తులో రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తే అవకాశముందని, అలాగే పశువులకు కూడా తాగునీటి కొరత ఏర్పడుతుందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే విచారణ చేపట్టి చెరువు నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు.

## ఎన్‌టీపీసీ తెలంగాణ స్టేజ్-2 యాష్ డైక్ నిర్మాణం కోసం మొగల్ పహాడ్ లో గ్రామసభ



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 11 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని మొగలపహాడ్ గ్రామంలో ఎన్‌టీపీసీ తెలంగాణ స్టేజ్–2 థర్మల్ పవర్ ప్రాజెక్టు (3ఐ800 మెగావాట్లు)కు సంబంధించిన యాష్ డైక్ నిర్మాణం కోసం భూసేకరణ ప్రక్రియలో భాగంగా సోమవారం గ్రామసభ నిర్వహించారు. భూసేకరణ చట్టం నిబంధనల మేరకు ఈ సమావేశం చేపట్టినట్లు అధికారులు తెలిపారు.ప్రాజెక్టుకు అవసరమైన భూముల స్వాధీనం కోసం ప్రాథమిక గెజిట్ నోటిఫికేషన్‌ను 2024 సెప్టెంబర్ 5న జారీ చేయగా, సెప్టెంబర్ 13న స్థానిక పత్రికల్లో ప్రచురించారు. అనంతరం చట్టపరమైన విధానంలో భాగంగా 2026 మే 11న గ్రామసభను నిర్వహించారు.పెద్దపల్లి ఆర్డీవో, భూసేకరణ అధికారి గంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సుమారు 300 మంది గ్రామస్తులు పాల్గొన్నారు. భూసేకరణకు సంబంధించిన పరిహారం, గ్రామ అభివృద్ధి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలపై తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు.ఈ సందర్భంగా అధికారులు భూసేకరణ ప్రక్రియను గ్రామస్తులకు వివరించి, ప్రజలు ఇచ్చిన వినతులు, సూచనలను ప్రభుత్వ నిబంధనలు, విధానాల ప్రకారం సంబంధిత అధికారులకు పంపిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్, ఎన్‌టీపీసీ డీజీఎం (హెచ్‌ఆర్) ప్రవీణ్ కె. చౌదరి, కుందనపల్లి సర్పంచ్ కొమురయ్య, అంతర్గాం ఎస్‌ఐ వెంకట్, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మి, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు

## తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకున్న సింగరేణి యాజమాన్యం



**మంత్రికి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపిన కాంటాక్ట్ కార్మికులు**

రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 11 (అక్షరం న్యూస్):

ఆర్‌జీ–3 జీఎం కార్యాలయంలో కాంట్రాక్ట్ ఆఫీస్ బాయ్స్‌గా పనిచేస్తున్న ఏడుగురు కార్మికులను ఇటీవల టెండర్ ప్రక్రియలో భాగంగా తొలగించగా, వారి సమస్యపై సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకన్న ఆధ్వర్యంలో కార్మికులు మంథని కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్‌ను కలిసి తమ గోడును వినిపించారు.అనంతరం వారి సహకారంతో ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కలిసి వినతిపత్రం అందజేశారు. మంత్రి జోక్యంతో సింగరేణి యాజమాన్యం స్పందించి తొలగించిన ఏడుగురు కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకుంది.ఈ సందర్భంగా కార్మికులు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కాంగ్రెస్ నాయకుడు తొట్ల తిరుపతి యాదవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా కార్మికులకు న్యాయం జరిగేలా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కె. మోహన్, రాకేష్, సంఘర్ష్, నాగరాజు, రవీందర్, రాజు, శ్రీనివాస్,జకుల వెంకటేష్, సంపత్, సంజీవ్, ఓదేలు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

•రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

•రాబోయే 15 రోజుల్లో 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలి..

•నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలి..

•ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలి..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 11 (అక్షరం న్యూస్)

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా తాజా ఓటరు జాబితాను 2002 ఎస్ఐఆర్ జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతిని సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారుఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో రాబోయే 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారులు తమ బృందాలను ప్రోత్సహించి మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. మ్యాపింగ్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కేవలం ఇళ్ల గుర్తింపు, వ్యక్తుల గుర్తింపుకు మాత్రమే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కోసం అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లను అన్ని వనరుల నుంచి గుర్తించి నియమించుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రారంభమైన తర్వాత ప్రతిరోజూ ఫారాల పంపిణీ, సేకరణపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా చర్యలు తీసుకోవాలని, నిజమైన ఓటరు ఎవరూ కూడా తన ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని ఆదేశించారు. మ్యాపింగ్ పురోగతిని పెంచేందుకు ప్రతి బుధవారం రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సిఈఓ తో మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియ పురోగతి వివరించారు. గత సమీక్ష సమావేశం నాటికి జిల్లాలో మ్యాపింగ్ శాతం 36 శాతంగా ఉండగా, ప్రస్తుతం అది 42 శాతానికి చేరుకుందని తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ ప్రతిరోజూ ప్రత్యేకంగా పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని చెప్పారు.ఉదయం, సాయంత్రం సమయాల్లో మరింత విస్తృతంగా ఫీల్డ్ స్థాయిలో పనులు నిర్వహిస్తున్నామని, రాబోయే 15 రోజుల్లో కనీసం 50 శాతం మ్యాపింగ్ పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ అన్సారి, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ లబ్ధిదారులకు పౌష్టికాహారం పంపిణీ చేసిన సర్పంచ్ చిందం మహేష్



రామగిరి, పెద్దపల్లి జిల్లా, మే 11 (అక్షరం న్యూస్):

రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఉప్పరల కేసారం–2 అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నపిల్లలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారం (టేక్ హోమ్ రేషన్ - ) ను సోమవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక సర్పంచ్ చిందం మహేష్ లబ్ధిదారులకు బాలామృతం, బియ్యం, కందిపప్పు, వంట నూనె, కోడిగుడ్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని ప్రతి లబ్ధిదారుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంత మహిళలు, చిన్నారులకు ఎంతో మేలు జరుగుతోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు -- అన్నదాతలకు అవగాహన కార్యక్రమం



రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 11 అక్షరం న్యూస్ :

రామగిరి మండలం ఆదివారం పేట గ్రామంలో సోమవారం "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" పేరుతో అన్నదాతలకు అవగాహన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల పరిశోధన సంస్థకు చెందిన డాక్టర్ ఎల్లా గౌడ్ మాట్లాడుతూ రైతులు యూరియాను అవసరానికి మించి వినియోగించకుండా తక్కువగా వాడటం వల్ల సాగు ఖర్చులు తగ్గడమే కాకుండా నేల ఆరోగ్యం కూడా కాపాడబడుతుందని తెలిపారు. అవసరమైన మేరకే రసాయన ఎరువులు, మందులు వినియోగించి ప్రకృతిని సంరక్షించాలని సూచించారు.వరి పంటతో పాటు ఆయిల్ ఫామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం, పంట మార్పిడి విధానాన్ని పాటించడం ద్వారా రైతులు సుస్థిర ఆదాయం పొందవచ్చని వివరించారు. సేంద్రియ వ్యవసాయ విధానాలను అనుసరించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చిందం శ్రీకాంత్, ఏఈఓ నవీన్ తదితరులు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.

## ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -11(అక్షరం న్యూస్ )

ఇల్లులేని ప్రతీ పేదవాడికి ఇల్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చాలని ఉద్దేశంతో ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూన్నారని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ళ బాల్ రెడ్డీ అన్నారు సోమవారం ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామంలో దోమలగంత నర్సిములు నూతన ఇల్లు గృహ ప్రవేశకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా , పోతుగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సయ్య , గ్రామ సర్పంచ్ పెండ్యాల మహేందర్ రెడ్డి ల తో కలసి ప్రారంభించారు.ఇండ్లు లేని ప్రతి నిరుపేదకు పక్కా ఇల్లు కట్టించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి దశలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతోంది. పేద ప్రజల సంక్షేమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. పేదల ముఖంలో చిరునవ్వు చూడటమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం" అని పేర్కొన్నారు.లబ్ధిదారు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండం రాజిరెడ్డి , ఎ ఎం సి వైస్ చే ర్మన్ రాంరెడ్డి ,మార్కెట్ కమీటి డైరెక్టర్ క్యారం రాజు, కొండాపూర్ గ్రామశాఖ అధ్యక్షులు గంత రాజు ల ఎన్ ఐ ఎస్ యూ జిల్లా అధ్యక్షులు భాను ,సీనియర్ నాయకులు వంగ మోహన్ రెడ్డి దేవిరెడ్డి వట్టిమాళ్ళ రాజేశం, సోషల్ మీడియా యారటి భారత్,వివిధ గ్రామాల అధ్యక్షులు, వివిధ హోదాలో వున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు,, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## మహానాడు రవాణా కమిటీలో బి. సంజయ్ కుమార్.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 11/అక్షరం న్యూస్ -:

తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నెల్లూరులో నిర్వహిస్తున్న మహానాడు - 2026 నిర్వహణలో భాగంగా రవాణా కమిటీలో టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జ్ బి. సంజయ్ కుమార్ కు చోటు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానాడులో నాకు అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు, నారా లోకేష్ కి తెలంగాణ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు ముస్తాబాద్ లో రైతులకు శాస్త్రీయ సాగుపై అవగాహన




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -11(అక్షరం న్యూస్ )

ఇటీవల నిర్వహిస్తున్న రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా సోమవారం

ముస్తాబాద్ మండల కేంద్రం లోని రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు -- అన్నదాతల అవగాహన కార్యక్రమం" నిర్వహించారు.ఈ సందర్భంగా డా. జి. ప్రియదర్శిని (అసిస్టెంట్ ప్రొఫెసర్) రైతులకు పలు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా యూరియా వినియోగాన్ని తగ్గించడం, సాగు ఖర్చులను నియంత్రించడం, నేల సారాన్ని పరిరక్షించడం, పంటల మార్పిడి పద్ధతులను పాటించడం, నీటి వినియోగాన్ని ఆదా చేయడం సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం వంటి విషయాలను వివరంగా తెలియజేశారు.వ్యవసాయ అధికారి . అనుషా ప్రభుత్వ వ్యవసాయ పథకాలు, సబ్సిడీలు, సన్నగింజ వడ్ల రకాల గురించి రైతులకు సమగ్ర సమాచారం అందించారు. ఈ అవకాశాలను రైతులు సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు.అదేవిధంగా హార్టికల్చర్ అధికారి వి. గోవర్ధన్ రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్, కూరగాయల నర్సరీలు మరియు ఆయిల్ పామ్ సాగుకు అందుబాటులో ఉన్న సబ్సిడీల గురించి వివరించారు.విద్యార్థులు పి. శ్రీధర్, ఎం. హరిప్రియ వర్మీ కంపోస్టింగ్‌పై అవగాహన కల్పించి, సేంద్రియ ఎరువుల తయారీ విధానం మరియు వాటి ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం. వెంకటేశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ టి. విజయ్ రెడ్డి, పాల్గొని, రైతులు నూతన వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని ప్రోత్సహించారు.సుమారు 55 మంది రైతులుపాల్గొన్నారు . కోతుల బెడదను అరికట్టేందుకు ప్రభుత్వం సోలార్ ఫెన్సింగ్‌పై సబ్సిడీ అందించాలని కోరారు. అలాగే, వడ్ల సన్న రకాల విత్తనాలను గ్రామ స్థాయిలో రైతులకు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, పచ్చి ఎరువుల విత్తనాలను కూడా గ్రామ స్థాయిలో సకాలంలో అందుబాటులో ఉంచాలని కోరారు. రైతులు తమ అభిప్రాయాలు మరియు సూచనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం రైతుల్లో అవగాహన పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించిందని నిర్వాహకులు తెలిపారు.

# బండి సంజయ్‌ను బర్తరఫ్ చేయాలి



బండి సంజయ్ కుమారుడిని వెంటనే అరెస్టు చేయాలి'

ముస్తాబాద్ బీ ఆర్ ఎస్

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /మే -11(అక్షరం న్యూస్ )

బీసీ బలహీన వర్గానికి చెందిన బాలికను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ మానసికంగా, లైంగికంగా వేధింపులకు గురిచేసి చిత్రహింసలకు గురి చేయడం దుర్మార్గమని ముస్తాబాద్ మండల బీ ఆర్ ఎస్ పార్టీ మండిపడ్డారు. సోమవారం మండలకేంద్రం లో ఆ పార్టీ కార్యాలయం లో

విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు ఇంతటి దుర్మార్గానికి పాల్పడడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఫోక్సో కేసు నమోదై మూడు రోజులు ఐనా భగీరథను ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. చట్టం అందరికీ ఒకేలా ఉండాలని సామాన్యుడికి ఒకలా, కేంద్ర మంత్రి కుమారుడికి మరోలా చట్టం ఉంటుందా అని వారు ప్రశ్నించారు.


భగీరథను ఫోక్సో కేసు కింద అరెస్ట్ చేసి మైనర్ తల్లిదండ్రులను వేధింపుల నుండి కాపాడాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, పోలీసులు, ఉన్నతాధికారులు స్పందించి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పై కేసు నమోదు చేయడంతో పాటు బర్తరఫ్ చేయాలని ఆయన కుమారుడిని ఫోక్సో కేసులో వెంటనే అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం చేసి బాలిక కుటుంబానికి అండగా న్యాయం జరిగే వరకూ పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశములో ముస్తాబాద్

సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్ రావు, ముస్తాబాద్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏద్దండి నర్సింహా రెడ్డి,

ముస్తాబాద్ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు చెవుల మల్లేశం,ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, పార్టీ నాయకులు ముక్క మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు,

# ఎక్కువ వాల్యూమ్‌తో సంగీతం వింటున్నారా..? అయితే జాగ్రత్త..!

అధిక శాతం మంది ఎక్కువ శబ్దంతో సంగీతాన్ని వింటూ ఉంటారు. అలాగే శుభ కార్యాల్లో ఎక్కువ శబ్దంతో పాటలు వింటూ డ్యాన్స్ చేస్తూ ఉంటారు. అయితే ఇలా భారీ శబ్దాలతో సంగీతం వినడం హానికరమని నిపుణులు చెబుతున్నారు. అధిక శబ్దాలతో సంగీతం వినడం వల్ల చిన్న వయస్సులోనే తిరిగి సరిచేయలేని వినికిడి నష్టం కలుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్కువ శబ్దంతో సంగీతం వినడం వల్ల వినికిడి శక్తి తగ్గడం నెమ్మదిగా ప్రారంభమవుతుంది. దీనిని ప్రారంభ దశలో చాలా మంది గుర్తించలేరు. అయితే ఈ నష్టం తిరిగి సరిచేయలేనిదని కనుక ముందు జాగ్రత్త అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు. వినికిడి నష్టం కలగకుండా ఉండాలంటే హెడ్ ఫోన్ వంటి వ్యక్తిగత ఆడియో పరికరాలను 60 శాతం కంటే తక్కువ వాల్యూమ్ తో ఉపయోగించాలి.



### విరామం తీసుకోవడం ముఖ్యం..

అలాగే ఒక గంట ఉపయోగించిన తరువాత విరామం తీసుకోవడం కూడా చాలా ముఖ్యం. ఎంత ఎక్కువ శబ్దంతో సంగీతాన్ని వింటే తీసుకునే విరామ సమయం కూడా అంతే ఎక్కువగా ఉండాలని అప్పుడే వినికిడి నష్టం తగ్గుతుందని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా యువత అధిక శబ్దంతో సంగీతాన్ని వింటూ ఉంటారని దీని వల్ల వినికిడి నష్టం ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుందని వినికిడి నష్టం పట్ల జాగ్రత్తగా ఉండాలని నిపుణులు తెలియజేస్తున్నారు. ముఖ్యంగా పిల్లల్లో వినికిడికి సంబంధించిన పరీక్షలు చేయిస్తూ ఉండాలని ముందస్తుగా గుర్తించడం వల్ల చికిత్స అందించడం సులభం అవుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే నవజాత శిశువుల్లో వినికిడి లోపాలను గుర్తించడం కూడా చాలా ముఖ్యమని తీవ్రమైన వినికిడి లోపం ఉన్న శిశువులకు కోక్లియర్ ఇంప్లాంట్ ద్వారా తిరిగి వినగలిగేలా చేయవచ్చని అలాగే ఆడిటరీ బ్రెయిన్ స్టెమ్ ఇంప్లాట్ వంటి ఆధునిక సాంకేతికతను ఉపయోగించి వినికిడిని పునరుద్ధరించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

### చిన్నారుల్లో అయితే..

అలాగే చిన్నారుల్లో వినికిడి లోపాలను ముందుగానే గుర్తించి సమయానికి తగిన చికిత్స అందించడం వల్ల వారిలో మాట, భాష, అభ్యాస సామర్థ్యాలు సంపూర్ణంగా అభివృద్ధి చెందుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఒకవేళ వారిలో వినికిడి లోపాన్ని గుర్తించకపోతే వారిలో సంభాషణ నైపుణ్యాలు, విద్యాపురోగతి, మానసిక, సామాజిక అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తక్కువ శబ్దంతో సంగీతాన్ని విని ఆనందించాలని, భారీ శబ్దంతో సంగీతాన్ని వినడం హానికరమని, అలాగే ప్రతి ఒక్కరు వినికిడి లోపంపై అవగాహన కలిగి ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

## జనగణన సేకరణపై మున్సిపల్ కమిషనర్ పరిశీలన



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 11/అక్షరం న్యూస్ -:

భారత జనగణన -- 2027 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నుండి ఈ నెల 9 వరకు మొదటి దశ ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన సమాచార సేకరణ కార్యక్రమం జరగనున్నది. ఈ సందర్భంగా మంగళవారం మున్సిపల్ కమీషనర్ అండ్ చార్జ్ ఆఫీసర్ తుంగపిండి రాజలింగు 19 వ వార్డులో జనగణన కార్యక్రమాన్ని ఎన్యూమరేటర్, సూపర్వైజర్ సంబంధిత వార్డు అధికారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని మొత్తం 24 వార్డుల పరిధిలో 75 మంది ఎన్యూమరేటర్లు మరియు 13 మంది సూపర్వైజర్లు ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు. ప్రజలు గుర్తింపు కార్డులను పరిశీలించి పూర్తి సహకారం అందించాలని కోరారు.

జనగణన సిబ్బంది కేవలం ఇండ్ల జాబితా మరియు గృహ వివరాలకు సంబంధించిన (33o1) ప్రశ్నలను మాత్రమే అడుగుతారనీ తెలిపారు. ఓటీపీ లు, బ్యాంకు ఖాతా వివరాలు లేదా ఇతర వ్యక్తిగత రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అడగరన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అధికారిక సిబ్బందికే సమాచారాన్ని అందించాలన్నారు.ఈ కార్యక్రమములో పి. కృష్ణ ప్రసాద్, రెవెన్యూ అధికారి అండ్ అదనపు ఛార్జ్ అధికారి ఎన్. సదయ్య , సూపర్వైజర్, శ్రీమతి. ఏ. వెంకట రాజమ్మ , ఎన్యూమరేటర్ ఎస్. రాజేశ్వర్రావు, వార్డు అధికారి మరియు జన గణన సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉంటేనే ఆనందంగా జీవిస్తారు

- -మందమర్రి ఏరియా జి.ఎం ఎన్. రాధాకృష్ణ.



మంచిర్యాల జిల్లా/ మందమర్రి/ మే 11/ అక్షరం న్యూస్ -:

ఆరోగ్యంగా ఉంటేనే ఆనందంగా జీవిస్తారని మందమర్రి జీఎం. ఎన్. రాధాకృష్ణ అన్నారు మంగళవారం మందమర్రి పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్స్ లో సీనియర్ సిటిజెన్ ల కోసం ఏర్పాటు చేసిన ఆరోగ్య యోగా శిబిరాన్నీ ఆయన ప్రారంభించారు. ఉద్యోగులు మరియు కార్మికులు రిటైర్ అయిన తర్వాత ఆరోగ్యంగా ఉంటేనే ఆనందంగా జీవించ గలుగుతారని మన ఆస్తుల కంటే ఆరోగ్యం చాలా విలువైనదని అన్నారు. యోగాలో భాగమైన ఆసనాలు, ప్రాణాయామాలు, బ్రీతింగ్, ఎక్సర్సైజెస్, ధ్యానము చేయడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యాన్ని పొందవచ్చన్నా. మూడు నెలల శిక్షణా కార్యక్రమంలో మధ్యలో ఆపివేయకుండా ప్రతిరోజు సీనియర్ సిటిజెన్లు హాజరు కావాలని అన్నారు. ప్రస్తుతం రిటైర్డ్ కార్మికుల కొరకు ఫిజియోథెరపీ సెంటర్ నిర్మాణం చేశామని గ్రౌండ్ కు గేటు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కార్మికుల సంక్షేమానికి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మున్సిపల్ చైర్మన్ తుంగపిండి రాజలింగు, యోగా టీచర్లు కొంపెల్లి రమేష్, బర్ల సదానందం, రిటైర్డ్ కార్మిక సంఘం అధ్యక్షులు వాసాల శంకర్, సెక్రటరీ మెల్లి వీరన్న, యోగ సభ్యులు గంప అనిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు జి.ఎం రాధాకృష్ణ ను ఘనంగా సత్కరించారు.

## వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన - దుర్గం మురళి నేత విలేకర్

భా(దా(ది కోత్తగూడెం జిల్లా/ గుండాల/ మే11(అక్షరం న్యూస్ ) గుండాల మండలం తురుబాక (గామంలో పెళ్లి పందిరి హాల్లో జనగం కాంతరావు(లేటు ) - లక్ష్మి దంపతుల కుమారుడు రుతిక్ కుమార్ - తేజశ్రీ వివాహ రిసెప్షన్ కు విలేకర్ దుర్గం మురళి దంపతులు ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త జీవితాన్ని ప్రారంభిస్తున్న వధూవరులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో దుర్గం వెంకటలక్ష్మి సిరి తదితరులు పాల్గొన్నారు



# రాజకీయ పార్టీల్లో సర్ భయాలు !



న్యూఢిల్లీ,మే11 సర్ ప్రక్రియ పేరు చెబితేనే రాజకీయ పార్టీల్లో గుబులు పుడుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో త్వరలోనే సర్ ప్రక్రియ మొదుల కానుంది. దీంతో ఓటర్ల ఏరివేత చేపడతారు. చనిపోయిన వారి, బోగస్ ఓట్లతో పాటు, డబుల్ ఓట్లు, ఇతర రాష్ట్రాల్లోనూ ఉన్న ఓట్లను తొలగిస్తారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ సాగింది. ఇప్పుడు ఎపి, తెలంగాణలో సాగనుంది. అయితే సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్, బిఆర్ఎస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు తమ పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశాయి. బూత్ లెవల్లో అప్రమత్తం గా ఉండాలని హెచ్చరించాయి. దీనినిబట్టి వీరి ఆందోళన ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. నిజంగానే అవసరమే. అర్హులైన వారి ఓట్లను తొలగిస్తే ఆక్షేపించాల్సిందే. అడ్డుకోవాల్సిందే. అలాగే నకిలీ ఓట్లను తొలగిండంలో కూడా రాజకీయ పార్టీలు సహకరించాలి. సర్ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా సంస్కరించే కార్యక్రమం దేశం నలుమూలలా సంచలనంగా మారిన నేపథ్యంలో ఈ భయాందోళనలు వెన్నాడుతున్నాయి. ఈ కార్యక్రమం ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయా రాష్ట్రాల్లో చేపట్టడం జరిగింది. అయితే జాబితాను సంస్కరించడం ఇదే మొదటిసారి కాదు. 1951 నుంచి 2004 వరకు ఇలాంటి కార్యక్రమం 8 సార్లు జరిగింది. 2004 తర్వాత మళ్లీ ఇప్పుడు అంటే 21 ఏండ్ల తర్వాత ఈసీ ఈ కార్యక్రమం చేపట్టింది. అయితే ఇంతకు మునుపు లేని గందరగోళం, దుమారం ఇప్పుడే ఎందుకనేది ప్రశ్న.సర్ పేరుతో లక్షలాది మంది పేర్లను ఓటర్ల జాబితాలనుంచి తొలగిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. అందుకే రాజకీయ పార్టీల్లో ఇది భయాందోళన కలిగిస్తుంది. రాజకీయా పార్టీలు కావాలని ఓటర్లను చేర్పిస్తుంటారు. ఇందులో బోగస్ ఓట్లు కూడా ఉంటాయి. ఓటు అనేది రాజ్యాంగం ప్రతి పౌరుడికీ కల్పించిన హక్కు. అది ప్రతి ఒక్కరికి అవసరం. ప్రజాస్వామ్యంలో ఓటర్ గా నమోదు చేసుకోవడం బాధ్యత. ఓటు వేయడం కూడా అంతే బాధ్యతగానే భావించాలి. కానీ రాజకీయ పార్టీలకు తమ బోగస్ ఓట్లు తొలగిపోతాయన్న భయం పట్టుకుంది. బెంగాల్, బాహార్‌లలో చొరబాటుదారులను ఓటర్లు చేర్చారు. అలా లక్షల్లో ఓట్లు చేరిపోయాయి. అందుకే ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా వాటిని తొలగించింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో నేతలు లబోదిబోమన్నారు. అర్హులు అనర్హులవటం, లేక ఇప్పుడు అనర్హులు భవిషత్తులో అర్హులవ్వటం జరగరాదు. ఓటరు మరణించినప్పుడు వాటిని తొలగగించాలి. అలాగే అనర్హులు లేదా ఇతర దేశీయులు ఉన్నప్పుడు కూడా వాటిని తొలగించాలి. అందుకే సర్ ప్రక్రియ అదే పనిచేస్తుంది. మరొక కారణం ఒక మనిషి పేరుమీద రెండు ఓట్లు ఉన్నప్పుడు. కూడా తొలగించడం సరైన చర్యనే. ఉమ్మడి ఎపిలో ఆంధ్రావాళ్లవి తెలంగాణలో కూడా ఓట్లు ఉండేవి. రెండు విడతల ఎన్నికలు జరిగినప్పుడు ఇక్కడా, అక్కడా ఓటేసిన సందర్భాలు కోకొల్లలు. ఇలాంటివి సహేతుకమైన కారణాలుగా గుర్తించి తొలగించాల్సి ఉంటుంది. వీటిమీద ఎవరికీ అభ్యంతరం వుండకూడదు. రాజకీయ పార్టీలు ఇలాంటి వారి విషయంలో సమాచారం అందచేయాలి. ఇటీవల ఎన్నికల సంఘం ఒక్క బెంగాల్ లో 90 లక్షల మందిని ఓటరు జాబితా నుంచి తొలగించింది. ఇందులో బంగ్లా నుంచి దొంగచాటుగా వచ్చిన వారే 90శాతం మంది ఉన్నారు. ఒక వ్యక్తికి ఒకటే ఆధార్ కార్డు, ఒకే పాన్‌కార్డు, ఒకే పాస్‌పోర్ట్ ఉంటుంది. వారి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడి, ఒక మనిషికి ఒకే ఓటు ఉండేలా చేయటం సాధ్యం అయ్యేదా అయినా ఎన్నికల సంఘం ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం లేదు. ఓటరు తమ అడ్రస్‌ను మార్చుకునే వెసులబాటు ఉండాలి. ఆధార్, ఫోన్ నంబర్ లింక్ అయితే సమస్య రాదు. తాము జీవించి ఉన్నామని నిరూపించుకునే ఆన్‌లైన్ వెసులు బాటు కల్పించగలిగితే మరీ మంచిది. బ్యాంకు ఖాతా, పాన్‌కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసినట్టు, ఓటరు కార్డు కూడా ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా దొంగ ఓట్లను అరికట్టవచ్చు.

ఎన్నికల్లో బయోమెట్రిక్ ఆధారంగా ఓటు వేసే విధానం తీసుకురాగలిగితే ఇక పంచాయితీయే ఉండదు. ఇలా చేస్తే.. ఓటరు జాబితా వెరిఫికేషన్ పేరుతో ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ ప్రక్రియ అవసరం రాకపోవచ్చు. ప్రజాస్వామ్య పక్రియను పూర్తిగా పటిష్టం చేయగలుగుతాం. రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి అధునాతన ఆలోచనలకు పూనుకోవాలి. అప్పుడు ప్రక్షాళనతో పిలేకుండా మరణించిన వారి పేర్లను తొలగించటం సులభం కాగలదు. రెండు ఓట్లు కలిగి ఉన్న ఓటర్లు ఒకే ఓటు కలిగి ఉండేలా పక్కాగా ఓటరు కార్డును రూపొందించాలి. ఓటుకు పక్కాగా ఆధ్యార్ తరహాలో నంబర్ కేటాయించాలి. ఓటును తొలగించటం అనే అంశం మీద సరైన ఏకాభిప్రాయం, అవగాహన రాజకీయ పార్టీల్లోనే లేదు. అందువల్ల ముందుగా పక్కాగా ఓటు నమోదు జరగాలి. దానికి పక్కాగా కార్డు ఉండాలి. నంబరుతో కూడిన ఆధార్, పాన్ తరహా కార్డులను జారీచేయాలి. రాజకీయ పార్టీలు ఇందుకు సహకరించాలి. కానీ దొంగఓట్లకు అలవాటు పడ్డ పార్టీలు అందుకు ముందుకు రావడం లేదు. అందుకే సర్ ప్రక్రియ పేరు చెప్పగానే భయాందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. ఓట్లు తొలగిస్తున్నారని అనుమానాలు రేకెత్తిస్తున్నాయ.

# తొలి మూడు ఫలితాల్లో నిలిచిన విద్యార్థులకు ప్రశంస

**పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు**

**ఒక్కొక్కరికి 5వేల చొప్పన నగదు అందించిన గద్దె దంపతులు**

విజయవాడ,మే11 పదో తరగతిలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, అనురాధ దంపతులు సత్కరించారు. నలభై మంది విద్యార్థులను సత్కరించి, ఒక్కొక్కరికి 5 వేల రూపాయల చొప్పున రెండు లక్షల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర భవిష్యత్తు, సంపద యువతే అని కూటమి ప్రభుత్వం బలంగా నమ్ముతోందన్నారు. మంత్రి లోకేశ్ తన విద్య అనుభవాన్ని ఉపయోగించి 100 రోజుల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ మార్కులతో విజయం సాధించారని కొనియాడారు. రౌడీయిజం, మాఫియా, హింస ఉన్న ప్రాంతాలు, దేశాలు సర్వనాశనం అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. రప్పా రప్పా అంటూ యువత జీవితాలని నాశనం చేసే పార్టీకి శాశ్వతంగా చరమగీతం పాడాలన్నారు. అటువంటి వాతావరణానికి దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లలో జరిగిన నష్టాన్ని గమనించిన ప్రజలు, తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలని కోరుకుంటూ కూటమి అభ్యర్థులకు భారీ మెజారిటీని అందించారన్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలన్నది సీఎం చంద్రబాబు సంకల్పమని స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణం అనేది కేవలం వ్యక్తి కోసం కాదని.. అది రాబోయే తరాల పిల్లల భవిష్యత్తు కోసమని అందరూ గుర్తుంచుకోవాలని తెలిపారు..యువతకు ఉజ్వల భవిష్యత్తును అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గద్దె రామ్మోహన్ స్పష్టం చేశారు. అమరావతి నగరం ఆంధ్ర రాష్ట్రం మొత్తానికి ఉపాధి కల్పించే నగరంగా మారబోతోందన్నారు. కూటమి ప్రభుత్వం తన అజెండాలో భాగంగా 20 లక్షల ఉద్యోగాల కల్పనను లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఇప్పటికే అనేకమందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. రాజకీయ సిఫార్సులు, లంచాలకు తావులేకుండా, ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ ఆధారంగానే టీచర్లను ఎంపిక చేస్తున్నారని తెలిపారు. బదిలీల విషయంలో కూడా ఇదే విధమైన పారదర్శక విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల చదువును ఎక్కడా ఆపవద్దని... ఫీజుల బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వెల్లడించారు. మరి కొంతమందికి స్ఫూర్తిని కలిగిస్తూ దాదాపుగా 40 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే గ్దదె రామ్మోహన్ సత్కారం చేశారని టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గ్దదె అనురాధ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఫస్ట్, సెకండ్, థర్డ్ వచ్చిన ప్రతి ఒక్కరితో పాటు, ఉపాధ్యాయుల ను సన్మానించారన్నారు. విద్యకు ఉన్న ప్రాధాన్యం సీఎంకు తెలుసు కాబట్టే డీఎస్సీలో మొట్టమొదటగా 16 వేల మంది టీచర్లను అపాయింట్ చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంతకం డీఎస్సీ మీదనే చేశారన్నారు. విద్యలో ఎన్నో సంస్కరణలను మంత్రి లోకేశ్ తీసుకొచ్చారన్నారు. 100 రోజుల ప్రణాళికను ఏర్పాటు చేసి ఉపాధ్యాయులందరినీ ఆ ఎ÷-లాన్‌లోకి తీసుకువెళ్లి మంచి ఉత్తీర్ణత సాధించారని కొనియాడారు. నేడు ప్రభుత్వ బడుల నుంచి వచ్చిన పిల్లలను పేపర్‌లో చూడటం పట్ల రాష్ట్ర ప్రజలందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని అనురాధ అన్నారు. మరికొంత మంది విద్యార్థులకు, ఎంతో మంది తల్లిదండ్రులకు స్ఫూర్తిని కలిగించే కార్యక్రమం ఇది అని చెప్పుకొచ్చారు. సమిష్టి కృషి, చంద్రబాబు ముందడుగు, లోకేశ్ సంస్కరణలు, ఉపాధ్యాయులు దాన్ని అనుసరించడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు వచ్చాయన్నారు.

# కొహెడ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి చర్యలు

**డిసెంబర్ 9 నుంచి సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు - మంత్రి తుమ్మల**

హైదరాబాద్,మే 11రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ వ్యవస్థను ఆధునీకరించే దిశగా కీలకంగా భావిస్తున్న కొహెడ సమగ్ర మార్కెట్ నిర్మాణ పనులు తుది దశలోకి చేరుకున్నాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు కొహెడ సమగ్ర మార్కెట్‌కు సంబంధించిన సవరించిన లేఅవుట్‌పై మార్కెటింగ్ అధికారులతో ఈ రోజు సచివాలయంలో సమగ్ర సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల... రైతులు, వ్యాపారులు మరియు ఇతర భాగస్వాముల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రాజెక్టు రూపకల్పనను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దినట్లు వెల్లడించారు. ప్రాజెక్టును 3 దశలలో పూర్తి చేసేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. తొలి దశ నిర్మాణ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి, ఈ ఏడాది డిసెంబర్ 9న మార్కెట్‌ను రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చేలా లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రస్తుతం బాటసింగారం మార్కెట్‌లో కొనసాగుతున్న లావాదేవీలను కొహెడ సమగ్ర మార్కెట్‌కు సాఫీగా తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతులు, వ్యాపారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా సమన్వయంతో తరలింపు పక్రియను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 9 నుంచే కొహెడ మార్కెట్‌లో లావాదేవీలు ప్రారంభమయ్యేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. కొహెడ సమగ్ర మార్కెట్‌ను అత్యాధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఓపెన్ ఎ÷-లాట్‌ఫారాలు, ట్రక్ డాకింగ్ షెడ్లు, డ్రైయింగ్ యార్డులు, విశాల రహదారులు, రవాణా సౌకర్యాలు, పారదర్శక లావాదేవీల కోసం సాంకేతిక వసతులు, రైతులకు అవసరమైన అన్ని సేవలను అందుబాటులో ఉంచేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని

పేర్కొన్నారు. సమగ్ర మార్కెట్ ద్వారా రైతులకు తమ ఉత్పత్తులకు మెరుగైన ధరలు లభించడంతో పాటు, మధ్యవర్తుల ప్రభావం తగ్గి, పారదర్శక మార్కెటింగ్ వ్యవస్థ ఏర్పడుతుందని మంత్రి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యవసాయ రంగ అభివృద్ధిలో కొహెడ సమగ్ర మార్కెట్ మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు.

÷రిత్తం ప్రాజెక్టును నిర్ణీత సమయంలో పూర్తి చేయడానికి సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ప్రాజెక్టుకు సంబంధించిన తుది ప్రతిపాదనను గౌరవ ముఖ్యమంత్రికి ఆమోదం కోసం సమర్పిస్తున్నామని వెల్లడించారు

## ఆర్థిక పరిస్థితిపై దిగజారి మాట్లాడవద్దు

**కొత్త సిఎం విజయ్‌కు స్టాలిన్ హెచ్చరిక**



చెన్నై,మే11 తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా టీవీకే చీఫ్ జోసెఫ్ విజయ్ ప్రమాణ స్వీకారం చేసి 24 గంటలు గడవకముందే ప్రతిపక్షాలు ఆయనపై విమర్శలకు దిగాయి. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే చీఫ్ ఎంకే.స్టాలిన్ విజయ్ ప్రసంగాన్ని తప్పుబడుతూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక పనితీరును విమర్శించడంపై సీఎం విజయ్‌ను హెచ్చరించారు స్టాలిన్. అప్పులపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్న విజయ్ మాటల్ని తప్పుబట్టిన ఆయన.. అబద్ధపు ప్రచారాలు ఆపాలంటూ చురకలంటించారు. 'ప్రభుత్వం వద్ద డబ్బులేదని వెంటనే చెప్పడం ప్రారంభించవద్దు. డబ్బు ఉంది.. కావాల్సింది దానిని ప్రజలకు ఇవ్వాలనే సంకల్పం, పాలించే సామర్థ్యం. ఐదేళ్లుగా కొవిడ్, వరదల వంటి సంక్షోభాలు సహా కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో పోరాడుతూనే.. మేం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశాం. 'గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పును వదిలేసి ఖజానాను ఖాళీ చేసింది' అనే ఆరోపణను మీ మొదటి ప్రసంగంలోనే ప్రస్తావించారు. నిజానికి రాష్ట్రంలో అప్పు పరిమిత స్థాయిలోనే ఉంది. ఫిబ్రవరి బ్జడెట్‌లోనే మేం రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని స్పష్టంగా వివరించాం. ఆ విషయం మీకు తెలియదా? మీకు ఓటు వేసిన ప్రజలను మోసం చేసి.. విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేయవద్దు! 'ఆచరణాత్మకంగా సాధ్యమయ్యే వాగ్దానాలు మాత్రమే ఇస్తాను' అని చెప్పి అధికారంలోకి వచ్చిన మీరు.. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ పాలనను ప్రారంభిస్తున్నారు. మాలాగే మీరు కూడా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఎలా నెరవేర్చాలనే మెళకువలను త్వరలోనే తప్పకుండా నేర్చుకుంటారని నమ్ముతున్నాను. మీకు ఓటు వేసిన ప్రజలతో పాటు నేనూ అదే ఆశిస్తున్నాను. మీ పాలనలో తమిళనాడు అభివృద్ధి ప్రస్థానం కొనసాగాలని మరోసారి నా శుభాకాంక్షలు!' అని తన సందేశాన్ని ముగించారు స్టాలిన్. కాగా.. కేంద్రంలో డీఎంకేకు చిరకాల మిత్రపక్షమైన కాంగ్రెస్ మద్దతుతో నిన్న(ఆదివారం) టీవీకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం విజయ్‌కు ఎక్స్ వేదికగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు స్టాలిన్. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే విజయ్ సంతకం చేసిన ప్రకటనలను కూడా ఆయన స్వాగతించారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాష్ట్రంలో మాదక ద్రవ్యాల నిరోధక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయడం వంటివి ప్రధాన ప్రకటనలలో ఉన్నాయి.

## సువేందు పిఎ హత్య కేసులో పురోగతి


**పోలీసుల అదుపులో బిహార్, ఉత్తర్ ప్రదేశ్‌లకు చెందిన ముగ్గురు**

కోల్‌కతా,మే11 :పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి వ్యక్తిగత సహాయకుడు చంద్రనాథ్ రథ్ హత్య కేసులో పురోగతి సాధించారు పోలీసులు. బిహార్, ఉత్తర్ ప్రదేశ్‌లకు చెందిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారణ నిమిత్తం అర్ధరాత్రి వేళ బెంగాల్‌కు తరలించినట్టు సమాచారం. నిందితులలో ఒకరు టోల్ ప్లాజా వద్ద యూపీఐ ద్వారా ఆన్‌లైన్ చెల్లింపు చేయడంతో దర్యాప్తు అధికారులు వారి కదలికలను గుర్తించారు. దీంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఇద్దరు బిహార్‌లోని బక్సర్‌కు చెందినవారు కాగా, మరొకరు యూపీలోని బల్లియా వాసి. అయితే.. అతను కూడా బక్సర్‌లోనే నివసిస్తున్నట్లు అధికారులు భావిస్తున్నారు. కాగా.. బెంగాల్‌లోని ఉత్తర 24 పరగణాల జిల్లాలో ఈ నెల 6న రాత్రి.. సువేందు అధికారి వ్యక్తిగత సహాయకుడు చంద్రనాథ్ రథ్ దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. కోల్‌కతా నుంచి తన స్కార్పియో వాహనంలో వెళుతున్న చంద్రనాథ్‌ను డోరియా రహదారిపై హత్య చేశారు. ఆయన వాహనాన్ని ఓ కారు అకస్మాత్తుగా ఓవర్ టేక్ చేయగా బైక్‌పై ఉన్న నిందితులు కారు ఎడమవైపు నుంచి వచ్చి నేరుగా చంద్రనాథ్‌పై కాల్పులు జరిపడంతో ఆయన మృతిచెందారు. ఈ ఘటనలో రథ్ డ్రైవర్‌కు కూడా బు÷-లలెట్ తగలడంతో గాయాలయ్యాయి. ఆయన్ను కోల్‌కతా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.

## జవాబుదారీదనం లేని ప్రధాని ప్రసంగం

**ఇలాంటి వారు దేశాన్ని నడపడం కష్టం**

**ఎక్స్ వేదికగా రాహుల్ విమర్శలు**



న్యూఢిల్లీ,మే11 కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. మోదీ జవాబుదారీతనాన్ని కోల్పోయారని అన్నారు. ప్రజలు ఏం కొనాలో.. ఏం కొనకూడదో చెప్పే పరిస్థితికి మోదీ వచ్చారంటూ మండిపడ్డారు. తెలంగాణ సభలో మోదీ చెప్పినవి ప్రబోధాలు కావని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు అని అన్నారు. రాజీపడిన ప్రధాని మోదీ.. దేశాన్ని నడపడం కష్టమన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో సోమవారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. ప్రతిసారీ బాధ్యతను ప్రజలపైనే నెట్టేస్తున్నారని, ఆయన మాత్రం జవాబుదారీతనం నుంచి తప్పించుకు తిరుగు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో బీజేపీ భారీ బహిరంగ సభ నిర్వహించింది. ఈ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం దేశంపై తీవ్రంగా ఉందని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్, యూరియా ధరలు అమాంతం పెరిగాయని తెలిపారు. రెండు నెలల నుంచి ప్రజలపై భారం పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, యుద్ధం కారణంగా వచ్చే నష్టాన్ని కేంద్రమే భరిస్తోందని వెల్లడించారు. క్లిష్ట సమయంలో దేశ ప్రజలు పెట్రోల్, డీజిల్ పరిమితంగా వినియోగించాలని కోరారు. ప్రజలు ఎలక్ట్రిక్

వాహనాలను వినియోగించాలని.. వర్క్‌ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ మీటింగ్‌లు పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా రవాణాను వినియోగించాలన్నారు. ఇవన్నీ కూడా ప్రజలను అప్రమత్తం చేసేవిగా లేవని రాహుల్ అన్నారు.

# 2027 డిసెంబర్‌కు కల్కి-2 విడుదలకు ప్లాన్





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, వైవిధ్యభరిత దర్శకుడు నాగ్ అశ్విన్ కలయికలో వచ్చిన కల్కి 2898 ఎడి భారతీయ సినిమా స్థాయిని ప్రపంచవ్యాప్తంగా మరోస్థాయికి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ విజువల్ వండర్ ఇప్పుడు రెండో భాగంతో మరింత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుందనే వార్తలు అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయి.మొదటి భాగం ముగింపులో వచ్చిన ట్విస్టులు, ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఎలివేషన్స్, కమల్ హాసన్ ఎంట్రీ ప్రేక్షకుల్లో భారీ ఉత్కంఠను రేకెత్తించాయి. దీంతో ఇప్పుడు అందరి దృష్టి 'కల్కి 2'పైనే ఉంది.తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని 2027 డిసెంబర్ నాటికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. భారీ స్థాయిలో ఉండే విజువల్ ఎఫెక్ట్స్, సీజీఐ పనుల కోసం ఎక్కువ సమయం అవసరమవుతుండటంతో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో భారతీయ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ ప్రాజెక్ట్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు.

ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే సీక్వెల్‌కు సంబంధించిన సుమారు 30 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్స్‌లో అమితాబ్ బచ్చన్,కమల్ హాసన్ లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రభాస్ ప్రస్తుతం 'స్పిరిట్', 'ఫౌజీ' వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నప్పటికీ, వచ్చే ఏడాది ప్రారంభంలో 'కల్కి 2' కీలక షెడ్యూల్స్‌లో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. మేకర్స్ ప్రణాళిక ప్రకారం 2027 ఏప్రిల్ నాటికి మొత్తం షూటింగ్ పూర్తి చేసి, ఆ తర్వాతి నెలలను పూర్తిగా పోస్ట్ ప్రొడక్షన్ పనులకే కేటాయించనున్నట్లు టాక్ వినిపిస్తోంది.ఈ సీక్వెల్‌లో ప్రభాస్ పోషిస్తున్న భైరవ, కర్ణ పాత్రలకు మరింత ప్రాధాన్యం ఉండనుందని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రభాస్, కమల్ హాసన్ మధ్య జరిగే పవర్‌ఫుల్ పోరాట సన్నివేశాలు సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి భాగం కేవలం కథకు పరిచయం మాత్రమేనని, అసలు యుద్ధం రెండో భాగంలోనే ప్రారంభమవుతుందని దర్శకుడు నాగ్ అశ్విన్ ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. దీంతో 'కల్కి 2'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. అన్ని అనుకున్నట్లే జరిగితే 2027 డిసెంబర్‌లో 'కల్కి 2' ప్రపంచవ్యాప్తంగా భారీ సంచలనం సృష్టించడం ఖాయమనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## వారణాసికి బయలుదేరుదాం

### హీరోయిన్ ప్రియాంక ఆసక్తిక పోస్ట్




ఎస్ఎస్ రాజమౌళి -మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీ అప్‌డేట్‌ను ప్రియాంకా చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. జర్నీలో ఉన్న ప్రియాంకా చోప్రా 'వారణాసి బయలుదేరుదాం'అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టింది. తాజా పోస్ట్‌తో ప్రియాంకా చోప్రా వారణాసి తాజా షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు అర్థమవుతోంది. షూటింగ్‌కు అవసరమైన నీటి కొరత కారణంగా ఇటీవలే వారణాసి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రియాంకా చోప్రా పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027 లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## విజయ్ పై ప్రియాంక వ్యాఖ్యలు వైరల్



గ్లోబల్ స్టార్‌గా ఓ వెలుగు వెలుగుతున్న ప్రియాంక చోప్రా సినీ ప్రయాణం ప్రస్తుత తమల సిఎం, హీరో విజయ్‌తో మొదలైంది. విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, ఆయన గురించి గతంలో ప్రియాంక చోప్రా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ అవుతున్నాయి. 2002లో విడుదలైన తమిజన్ సినిమాతో ప్రియాంక చోప్రా సినీ పరిశ్రమలో అడుగుపెట్టారు. ఈ చిత్రంలో విజయ్ హీరోగా నటించగా, ప్రియాంక హీరోయిన్‌గా కనిపించారు. అప్పట్లో కొత్తగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రియాంకకు తమిళ భాష కూడా తెలియదట. ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. నాకు అప్పట్లో తమిళం అస్సలు రాదు. డైలాగులను కాగితంపై రాసుకుని బట్టీ పట్టి చెప్పేదాన్ని. సినిమాల షూటింగ్ ఎలా జరుగుతుంది? సెట్స్‌లో పరిస్థితులు ఎలా ఉంటాయి? అనే విషయాలపై కూడా పెద్దగా అవగాహన లేదు. థియేటర్‌లో సినిమాలు చూడడమే నాకు తెలిసిన అనుభవం అంటూ గుర్తుచేసుకున్నారు. అయితే 'తమిళన్' షూటింగ్ సమయంలో విజయ్‌కు ఉన్న అభిమాన గణాన్ని చూసి తాను పూర్తిగా ఆశ్చర్యపోయానని ప్రియాంక తెలిపారు. షూటింగ్ జరుగుతున్న ప్రదేశాలకు వందలాది అభిమానులు వచ్చేవారని, సెట్స్‌లోకి రావడానికి కూడా పోటీ పడేవారని చెప్పారు. విజయ్ డ్యాన్స్ చేస్తున్నా, డైలాగులు చెబుతున్నా అభిమానులు ఆయననే చూస్తూ ఉండేవారు. ఆ క్రేజ్ చూసి నేను షాక్ అయ్యాను. ప్రజలు విజయ్‌ను దేవుడిలా ఆరాధిస్తున్నారనే భావన నాకు కలిగింది అంటూ ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఇక ప్రియాంక చోప్రా తల్లి మధు చోప్రా కూడా గతంలో విజయ్ వ్యక్తిత్వంపై ప్రశంసలు కురిపించారు. షూటింగ్ సమయంలో విజయ్ ప్రియాంకను ఎంతో గౌరవంగా చూసుకునేవారని, కొత్త హీరోయిన్ అయినప్పటికీ ఎంతో సహకరించారని తెలిపారు. మొదట్లో విజయ్‌తో సమానంగా డ్యాన్స్ చేయడం ప్రియాంకకు కాస్త కష్టంగా అనిపించిందని, కానీ ఆమె కఠిన సాధనతో తన ప్రతిభను నిరూపించుకుందని చెప్పారు. అలాగే 'తమిళన్' సినిమా అనుభవమే ప్రియాంకను నటనను పూర్తి స్థాయి కెరీర్‌గా ఎంచుకునేలా ప్రేరేపించిందని వెల్లడించారు. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన 'తమిళన్' సినిమా విడుదలైన తర్వాత మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమా ప్రియాంక చోప్రాకే కాకుండా దర్శకుడు మజీత్‌కు కూడా తొలి చిత్రం కావడం విశేషం.






## విశ్వంభర మూవీ పై భారీ అంచనాలు

### రెండు పార్టులుగా విడుదల అంటూ పుకార్లు

మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న భారీ సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభరపై మరోసారి సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ మొదలైంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నారనే వార్తలు ఇటీవల వైరల్‌గా మారాయి. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో త్రిష కథానాయికగా నటిస్తోంది. చాలా కాలం క్రితమే విడుదల కావాల్సిన ఈ సినిమా, పలు కారణాలతో వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. ముఖ్యంగా ప్రస్తుతం టాలీవుడ్‌లో సీక్వెల్స్ ట్రెండ్ బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో, 'విశ్వంభర'ను కూడా రెండు భాగాలుగా తీసుకురావాలని మేకర్స్ ఆలోచిస్తున్నారనే ప్రచారం జోరందుకుంది. అయితే ఈ వార్తలపై దర్శకుడు వశిష్ట తాజాగా స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. 'రెండు పార్ట్స్‌గా వస్తున్న విశ్వంభర' అంటూ సోషల్ మీడియాలో వచ్చిన ఓ పోస్టుకు స్పందించిన ఆయన.. 'అవునా.. నిజమా?' అంటూ వెటకారంగా రిప్లై ఇచ్చారు. దీంతో ప్రస్తుతం ఈ సినిమా రెండు భాగాలుగా విడుదలయ్యే ఆలోచన లేదనే విషయం స్పష్టమైంది. ఇక సినిమా షూటింగ్ దాదాపు పూర్తయినప్పటికీ, విడుదల మాత్రం ఇంకా ఆలస్యమవుతోంది. దీనికి ప్రధాన కారణం భారీ స్థాయిలో జరుగుతున్న విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ పనులేనని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా మొత్తం విజువల్ ఫాంటసీ ప్రపంచం నేపథ్యంలో తెరకెక్కుతుండటంతో, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదనే ఉద్దేశంతో మేకర్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని సమాచారం. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి స్వయంగా వీఎఫ్ఎక్స్ పనులను పర్యవేక్షిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రేక్షకులకు సరికొత్త విజువల్ అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో ప్రతి ఫ్రేమ్‌పై జాగ్రత్తలు తీసుకుంటున్నారట. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత కీరవాణి సంగీతం అందిస్తున్నారు. అలాగే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కోసం 'హను-మాన్' ఫేమ్ గౌర హరిని కూడా రంగంలోకి దింపినట్లు సమాచారం. మొత్తానికి 'విశ్వంభర' సాధారణ ఫాంటసీ చిత్రం కాకుండా, తెలుగు ప్రేక్షకులకు భారీ విజువల్ విందుగా నిలవబోతుందనే అభిప్రాయం సినీ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైనదే

### నటి త్రిష ఆసక్తికర పోస్ట్



ఫిల్మ్ స్టార్ త్రిష తన సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైందే అని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. త్రిష తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు పెట్టారు. నీలి రంగు చీరలో త్రిష ఆకట్టుకున్నది. తమిళనాడు సీఎంగా ఆదివారం విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ ఈవెంట్‌కు ఈసారీలోనే ఆమె హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన త్రిష సోమవారం తన సోషల్ మీడియా పోస్టుతో తన భావోద్వేగాన్ని మరింత స్పష్టంగా వ్యక్తం చేశారు. చెన్నై నెహ్రూ స్టేడియంలో సందడి చేసిన నటి త్రిష.. తన పోస్టులో ప్రేమ గొప్ప తనాన్ని వ్యక్తం చేశారు. రకరకాల స్టిల్స్‌తో దిగిన ఫోటోలను పోస్టు చేసిన త్రిష.. ప్రేమ ఎప్పటికీ గట్టిగానే వ్యక్తం అవుతుందన్న అభిప్రా యాన్ని ఆ పోస్టులో రాశారు. ద లవ్ ఈజ్ ఆల్వేస్ లౌడర్ అన్న క్యాషన్ ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. ఆ పోస్టులో తన స్టయిలిస్ట్ బృందానికి ఆమె థ్యాంక్స్ కూడా చెప్పింది.

## సైకలాజికల్ థ్రిల్లర్ నా వైఫ్ మిస్సింగ్

వరుణ్‌సందేశ్ నటిస్తున్న తాజా చిత్రం 'నా వైఫ్ మిస్సింగ్' సోమవారం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. సైకలాజికల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రానికి స్వాతిప్రకాష్ మంత్రిప్రగడ దర్శకురాలు. శివ కంఠంనేని, ఆర్.వెంకటేశ్వర రావు నిర్మాతలు. తొలి సన్నివేశానికి నిర్మాత సి.కల్యాణ్ క్లాప్‌నివ్వగా, అశోక్‌కుమార్ కెమెరా స్విఛాన్ చేశారు. సోమవారం రెగ్యులర్ షూటింగ్‌ను ప్రారంభించామని, ఆద్యంతం అనూహ్య మలుపులతో ఆకట్టుకునే కథ ఇదని, వైఫ్ ఎందుకు మిస్ అయిందనే అంశం ఆసక్తిని రేకెత్తిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: సతీష్‌కుమార్ ఎస్ఎస్, సంగీతం: సాయికార్తీక్, సంభాషణలు: ఆదిత్య భార్గవ్, కథ: ఉమర్జీ అనురాధ, దర్శకత్వం: స్వాతిప్రకాష్ మంత్రిప్రగడ.




## ఊర్విల్ పటేల్ అరుదైన రికార్డు

ఐపీఎల్ 2026 సీజన్‌లో ఒక అద్భుతం చోటుచేసుకుంది. చెన్నై సూపర్ కింగ్స్ యువ ఆటగాడు ఊర్విల్ పటేల్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిపోయాడు. కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా 50 పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో చేరిపోయాడు. నేడు చెన్నై వేదికగా లక్నో సూపర్ జయంట్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. దీంతో సురేష్ రైనా పేరిట ఉన్న పదేళ్ల రికార్డును సమం చేశాడు. రైనా 2014లో పంజాబ్ మీదనే 13 బంతుల్లో హాఫ్ సెంచరీ బాదాడు. ఇప్పుడు ఊర్విల్ అదే ఘనత సాధించడం విశేషం. మైదానం నలుమూలలా ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడుతూ ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఈ ఇన్నింగ్స్ చూసిన అభిమానులు ఆశ్చర్యంలో మునిగిపోయారు. పవర్ ప్లే సమయంలోనే ఊర్విల్ తన బ్యాట్ పవర్ ఏంటో చూపించాడు. గ్రౌండ్‌లో ప్రతి బంతిని బౌండరీకి పంపుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. తన అద్భుతమైన హిట్టింగ్ తో స్టేడియం మొత్తం హోరెత్తిపోయేలా చేశాడు. లక్నో బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా విరుచుకుపడ్డాడు. తన ఇన్నింగ్స్‌లో మొత్తం 8 సిక్సర్లు, 2 ఫోర్లు బాదాడు. పవర్ ప్లే ముగియకముందే తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వేలంలో తక్కువ ధరకు అమ్ముడైన ఈ ఆటగాడు ఇప్పుడు సంచలనంగా మారాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తూ అందరి దృష్టిని ఆకర్షించాడు.గతంలో సురేష్ రైనా 2014లో పంజాబ్ మీదనే కేవలం 13 బంతుల్లో యాభై పరుగులు చేశాడు. దశాబ్ద కాలంగా ఆ రికార్డు చెక్కుచెదరకుండా ఉంది. ఇప్పుడు ఊర్విల్ పటేల్ రైనాతో కలిసి ఉమ్మడి రికార్డును నెలకొల్పాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609